జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 2 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :169 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:30 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 8:27 । చంద్రాస్తమయం: 7:12 తిథి: బహుళ విదియ ఉ. 7:42 వరకు, తదుపరి తదియ, నక్షత్రం: ఉత్తరాషాఢ ఉ. 8:27 వరకు, తదుపరి శ్రవణం, యోగం: వైధృతి సా. 4:19 వరకు, తదుపరి విష్కంభం, కరణం: గరజి ఉ. 7:42 వరకు, తదుపరి వణిజ రా. 8:18 వరకు, తదుపరి భద్ర

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్, పాక్ మధ్య శాంతి చర్చలు పునఃప్రారంభించాలి

- మోదీ, షరీఫ్‌కు 100 మందికిపైగా ప్రముఖుల బహిరంగ లేఖ
- భారత్, పాకిస్థాన్ ప్రధానులకు 100 మందికిపైగా ప్రముఖుల విజ్ఞప్తి
- భారత్, పాక్ మధ్య శాంతి చర్చలు తిరిగి ప్రారంభించాలని లేఖ
- ఉద్రిక్తతలకు ముగింపు పలకాలని పిలుపు



వివరాలు 2లో..

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర?

- ఎమ్మెల్యేలకు రూ.35 కోట్ల ఆఫర్ ఆరోపణలు
- 15 మంది ఎమ్మెల్యేల రాజీనామాల ద్వారా ప్రభుత్వం పడగొట్టే యత్నమని ప్రచారం
- ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్ ఇచ్చారన్న ఆరోపణలతో ముగ్గురి అరెస్ట్
- డీఎంకే నేత సెంథిల్ బాలాజీ పేరు ప్రస్తావనకు రావడం రాజకీయంగా చర్చనీయాంశం
- ఆరోపణలను డీఎంకే ఖండిస్తూ.. ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని సవాల్



వివరాలు 2లో..



## ఫ్రీడం ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడం టు అబ్యూజ్ కాదు

- వాక్ స్వాతంత్ర్యం అభిప్రాయాలు చెప్పడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించటానికి హక్కు ఇస్తుందన్న పవన్
- వాక్ స్వాతంత్ర్యం ఉందని ఏదైనా మాట్లాడేందుకు వీలుండదు పరిమితులున్నాయని వ్యాఖ్య
- మా నిర్ణయాలతో విభేదించే హక్కు మీకు ఉంది. దాన్ని స్వాగతిస్తాం

**అమరావతి**

యూట్యూబ్ ఛానళ్ల పేరుతో జర్నలిస్టులుగా చెప్పుకుని కొందరు, ఎనలిస్టులుగా మరికొందరు, కులమతాల సభల పేరిట ఇంకొందరు ఇటీవలి కాలంలో ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. వారిపై కేసులు నమోదు చేస్తే అప్రజాస్వామికం, వాక్ స్వాతంత్రం హక్కు అనే వాదనల్ని తెరపైకి తెస్తున్నారు. ఇలాంటి వారిలో ఎక్కువమంది ఉప - మిగతా3లో

# పెట్టుబడుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ 1

- గూడూరులో మెగా ఫర్నిచర్ పార్క్: సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, జీవితంలో ఆ పార్టీ గెలవకూడదన్న సీఎం చంద్రబాబు
- ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని మరోసారి హెచ్చరించిన సీఎం
- పేదవారందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తాం
- డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలి.

**అమరావతి**


పేదలకు అండగా ఉంటూ సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పేదరిక నిర్మూలనకు అందరూ కృషి చేయాలని పీ4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలునిచ్చారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పేదవారందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తాం. డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలి. అందరికీ సంక్షేమ ఫలాలు అందాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలి. పారిశ్రామిక అభివృద్ధిలో ఏపీ చాలా ముందుంది. దేశంలోనే మెగా ఫర్నిచర్ పార్క్ - మిగతా3లో



## సింధు నది సంక్షోభం

- పాక్ సొంత తప్పిదాలే కారణమంటున్న నివేదిక
- సింధు నదీ పరీవాహక ప్రాంతంలో నీటి సంక్షోభానికి పాక్ నిర్లక్ష్యమే కారణం
- నిర్వహణ లోపం, అవినీతితో సాగునీటి వ్యవస్థలు నిర్వీర్యం
- దేశ ఆహార భద్రత, ఆర్థిక వ్యవస్థపై పడుతున్న తీవ్ర ప్రభావం

2



## భారత్‌కు వెళ్తే ఫోన్ తీసుకెళ్తా.. చైనాకు మాత్రం తీసుకెళ్లను


- భారత్‌కు వెళ్లేటప్పుడు తన ఫోన్‌ను వెంట తీసుకెళ్తానన్న అమెరికా సెనేటర్
- చైనా పర్యటనకు వెళ్తే మాత్రం ఫోన్‌ను వాషింగ్టన్‌లోనే వదిలేస్తానని వెల్లడి
- భారత్ అత్యంత నమ్మకమైన మిత్రదేశం అనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్య

2

## 30 రోజులు జైల్లో ఉంటే పదవి ఊడినట్టే!

- బిల్లుపై కేంద్రం కీలక నిర్ణయం
- ఈ కొత్త చట్టం ప్రకారం.. ఏదైనా తీవ్రమైన క్రిమినల్ లేదా అవినీతి కేసులో అరెస్టయి, వరుసగా 30 రోజులకు మించి జైల్లో ఉంటే పదవిని కోల్పోనున్న సదరు ప్రజాప్రతినిధి
- దేశ ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలందరికీ వర్తించనుంది
- ఈ బిల్లును పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈ సమావేశాల ప్రారంభంలోనే తన నివేదికను సభకు సమర్పించనుంది

2





## ప్రజలను గందరగోళ పరచడమే జగన్ పని

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- జగన్ మావిగన్ నినాదంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్
- రాష్ట్రంపై కక్ష సాధింపు కోసమే జగన్ మావిగన్ పాట అందుకున్నారని విమర్శ
- మూడు రాజధానుల పిచ్చి సిద్ధాంతంతోనే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని ఎద్దేవా
- మావిగన్ నినాదంతో సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడం ఖాయమని జోస్యం
- రాజధాని విషయంలో జగన్ పూటకో మాట మాట్లాడుతున్నారని ఆరోపణ

# తాము మావిగన్‌కు కట్టుబడి ఉన్నాం

**వచ్చే ఎన్నికలు 'మావిగన్ వర్సెస్ అమరావతి'.. చూసుకుందాం**

- ఏపీలో రూల్ ఆఫ్ ఫియర్ రాజ్యమేలుతోంది
- ఏపీలో ధర్మం, న్యాయం గాడి తప్పింది
- చంద్రబాబు తాను చేస్తున్న దోపిడీ, అవినీతి, దుర్మార్గపు పరిపాలనపై ప్రశ్నించే ఎవరినైనా అణచివేసే క్రమంలో దిగజారిపోతున్నారు
- ఎవరూ ఏం చేయలేరన్నట్లు ప్రవర్తిస్తున్నారు
- చంద్రబాబుని ఎవరూ ప్రశ్నించకూడదట. పశ్నిస్తే.. ఎల్లో మీడియాతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు
- మావిగన్ కు మద్దతు ఇచ్చేవారంతా వైసీపీకి ఓటు వేస్తారని వ్యాఖ్య
- ఎన్నికల మేనిఫెస్టోలో కూడా మావిగన్ ను చేరుస్తామని స్పష్టీకరణ



**తాడేపల్లి:**

తాము ఏం చేసినా ఫర్వాలేదు అనే స్థితిలో కూటమి ప్రభుత్వ పెద్దలు ఉన్నారని.. ఆ పర్యావసనమే ఇప్పుడు ఏపీలో నెలకొన్న దారుణ పరిస్థితులని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా పక్కకుపోయి రూల్ ఆఫ్ ఫియర్ రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తాడేపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రెండేళ్ల కిందట.. ఏపీ పేరు చెబితే సంక్షేమం, అభివృద్ధి గురించి, విద్యా వైద్యం, వ్యవసాయం.. పరిపాలనలో విప్లవాత్మక సంస్కరణలు, మంచి - మిగతా3లో



## హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం

- మాట నిలబెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- విజయవాడ నుంచి వెళ్లిన హజ్ యాత్రికులకు లక్ష రూపాయల సబ్సిడీ
- 331 మంది యాత్రికుల ఖాతాల్లోకి నేరుగా రూ. 3.31 కోట్లు జమ
- అదనపు విమాన చార్జీల భారాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు మైనార్టీ వ్యవహారాల సలహాదారు కృతజ్ఞతలు
- తప్పుడు ప్రచారంపై వైసీపీ మీడియాను హెచ్చరించిన ప్రభుత్వ సలహాదారు

# పునర్విభజన సమస్యలను పరిష్కరించాలి

## – ఆర్జేడి కి యుటిఎఫ్ వినతి.



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల పునర్విభజన సందర్భంగా జిల్లాలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల కేటాయింపులో నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె.శామ్యూల్, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కడపలోని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో యుటిఎఫ్ పక్షాన జిల్లాల పునర్విభజన పై పలు సమస్యలను ప్రస్తావిస్తూ ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన కారణంగా కడప, మరియు అన్నమయ్య జిల్లాలుగా విభజించినందున ఉపాధ్యాయులను ఆయా జిల్లాలకు విభజించే సందర్భంలో పలు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తూ పునర్విజనలో ముందుకు సాగాలన్నారు. అన్ని రకాల యాజమాన్యాలలోని గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయ పోస్టులను జోనల్ పోస్టులుగా ఆర్గనైజ్ చేయాలని కోరారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, ఉన్నత విద్యా విభాగాలను 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ గా చూపాలన్నారు. జిల్లాలలోని ఉపాధ్యాయ ఖాళీలను జనాభా ఆధారంగా విభజించాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను పోస్టులను బట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింపజేయాలని కోరారు. మహిళా ఉద్యోగులు 33 శాతం రిజర్వేషన్ కూడా ఉద్యోగుల కేటాయింపులో పరిగణలోకి తీసుకొని కేటాయింపులు చేపట్టాలన్నారు. ఉద్యోగుల కేటాయింపులో వయసు మరియు అనుభవాన్ని సమతుల్యం చేసేందుకు ఫీడర్ కేటగిరి సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లా బదిలీలు, ఎయిడెడ్ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయుల మొత్తం సర్వీసును కేటాయింపులలో పరిగణలోనికి తీసుకోవాలని, ఉద్యోగులకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో మానసిక వైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులతో పాటు, జువైనల్ డయాబెటిస్ ఉన్న పిల్లల తల్లిదండ్రులను, మానసిక వైకల్యం కలిగిన స్పౌజ్ ను ప్రాధాన్యత కేటగిరీ కింద తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 28 జిల్లాలుగా పునర్వవిజన చేసిన సందర్భంలో కడప, అన్నమయ్య, మరియు తిరుపతి జిల్లాలలో కొన్ని మండలాలను విలీనం చేసినందువల్ల ఆ విలీన ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగుల విభజన ప్రక్రియ జరిగే ముందు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన అంతర్ జిల్లా బదిలీలను చేపట్టాలని, ఫిజికల్ డైరెక్టర్, పిఎస్ హెచ్ఎం ఎగైనెస్ట్ పోస్టులలో పనిచేస్తున్న భాషోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయుల కు నష్టం జరగకుండా పోస్టుల విభజన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# చిన్నారి కిరణ్మయి కి ఆర్థిక సాయం అందించిన టీడీపీ నేతలు



**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం. నరేష్.**శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన బుటుకూరు ప్రదీప్, కీర్తి దంపతుల చిన్నారి కూతురు కిరణ్మయి ప్రాణాపాయ స్థితిలో ఉంది కిడ్నీ సంబంధిత వ్యాధితో నరకయాతన అనుభవిస్తోంది. తమ బిడ్డ ప్రాణాలను ఎలాగైనా బ్రతికించుకోవాలనే ఆరాటంతో ఆ నిరుపేద తల్లిదండ్రులు పాపను శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చిన్నారిని పరీక్షించి, కిడ్నీలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉందని, తక్షణమే సర్జరీ చేయాలని స్పష్టం చేశారు.అయితే అంత పెద్ద మొత్తంలో డబ్బు పెట్టే స్తోమత తనకు లేదని తండ్రి ప్రదీప్ కన్నీరు పెట్టుకోవడంతో జెమ్స్ హాస్పిటల్ యాజమాన్యం మానవత్వంతో స్పందించింది. ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సర్జరీ చేసి చిన్నారి కిడ్నీలో స్టంట్ వేశారు. ఆ సర్జరీ జరిగిన కొద్ది రోజులు పాప ఆరోగ్యం బాగానే ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తూ మళ్లీ సమస్య మొదటికే వచ్చింది.ఇప్పుడు పాప ప్రాణాలు దక్కాలంటే కిడ్నీని పూర్తిగా తొలగించాల్సిందేనని డాక్టర్లు చెబుతున్నారని ప్రదీప్ మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ద్వితీయ సర్జరీ మరియు తదుపరి చికిత్సల కోసం సుమారుగా రెండున్నర లక్షల నుండి మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని, అంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం తనలాంటి నిరుపేద కూలికి సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కళ్లెదుటే కూతురు నరకయాతన అనుభవిస్తుంటే ఏమీ చేయలేని స్థితిలో ఉన్నానని, మనసున్న దాతలు ఉదార హృదయంతో స్పందించి, తన చిన్నారి కూతురు కిరణ్మయి ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించి పునర్జన్మ ప్రసాదించాలని ఇరు చేతులూ జోడించి ప్రదీప్ వేడుకుంటున్నాడు.రూ. 20,000 ఆర్థిక సాయం అందించిన టీడీపీ నేతలు చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న టీడీపీ టౌన్ పార్టీ నాయకులు మానవత్వంతో ముందుకు వచ్చారు. టీడీపీ మండల అధ్యక్షుడు పైల బాబ్జి, టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షుడు సైలాడ. సతీష్,నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిలు కలిసి బాధితుడి కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయాన్ని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పుట్టిన రోజు సందర్భంగా అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ, మిగిలిన దాతలు కూడా తమ వంతు సహాయం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

# ఘనంగా పాతపట్నం లో ఎమ్మెల్యే ఎంజీఆర్ జన్మదిన వేడుకలు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** వేలాది మంది అభిమానుల సమక్షంలో పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు,కార్యకర్తలు అభిమానులు, వేలాదిగా వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది శుభాకాంక్షలు తీలియజేసేందుకు వచ్చిన వేలాదిమందికి భోజనాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రైవిలేజ్ కమిటీ మెంబెర్ మామిడి గోవిందరావు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గం నలుమూలలు నుంచి వేలాదిగా తరలివచ్చిన అభిమానులు,నాయకులు,ఐదు మండలాలకు సంబంధించిన మండల, డివిజనల్ స్థాయి అధికారుల సమక్షంలో కేక్ ను కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది,శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన వేలాదిమందికి భోజనాలు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 01( ప్రజా జ్యోతి)** బద్వేలు పట్టణంలోని 1వ వార్డు అగ్రహారంలో కుప్పయ్య ఆధ్వర్యంలో పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయబడింది. కార్యక్రమం అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ వద్ద పోలీసుల కాల్పులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మంగళవారం కాల్పులు కలకలం రేపాయి. నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఒక నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు నల్గొండ సీసీఎస్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల బృందం అతడిని పట్టుకునేందుకు మంగళవారం హైదరాబాద్‌కు చేరుకుంది.ఆదిభట్ల పరిసరాల్లోని హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో నిందితుడు వారిపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలోనే పోలీసులు ఆత్మరక్షణ కోసం అతడిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పుల్లో గాయపడిన నిందితుడిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భూష్మి శ్రీకాంత్‌గా పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం వనస్థలిపురంలోని ఆసుపత్రికి తరలించారు.పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో నిందితుడిపై నాలుగేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను హత్య చేసిన కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. పదికి పైగా దొంగతనాల కేసులు ఉన్నట్లు తేలింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**పోలీసుల పై కత్తితో దాడికి యత్నం..**

**ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు**

సోమవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో శ్రీకాంత్ ఓఖ 39 ఎః 6640 నంబర్ గల డీసీఎం ఐషర్ వాహనంలో ఇబ్రహీంపట్నం నుంచి బొంగులూరు వైపు ఫస్ట్ సర్వీస్ రింగ్ రోడ్ మీదుగా వెళ్తున్నాడు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సీసీఎస్ నల్గొండ పోలీసులు అనుమానంతో వాహనాన్ని ఆపి చెక్ చేయబోతే.. నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో పోలీసులపై దాడికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపగా, రెండు బుల్లెట్లు నిందితుడి కాళ్లకు తగిలాయని పోలీసులు తెలిపారు.గాయపడిన శ్రీకాంత్ ను వెంటనే 108 అంబులెన్స్‌లో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి చేరుకున్న నల్గొండ సీసీఎస్ పోలీసులు నిందితుడిని నల్గొండకు తరలించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించాక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిపై గతంలో ఉన్న ఆస్తి నేరాల కేసుల వివరాలు సేకరిస్తున్నారు.

## గాంధీ ఆసుపత్రిలో డాక్టర్స్ డే

**సికింద్రాబాద్ :** డాక్టర్స్ డే సందర్భంగా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డా. వాణితో పాటు హెచ్ ఓ డీ లు, సీనియర్ వైద్యులను మాజీ కార్పొరేటర్ ఏల్చురి సావిత్రి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు రోగులకు అందిస్తున్న సేవలను గురించి కొనియాడారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వాణి మాట్లాడుతూ ఈ సన్మానాలు, సత్కారాలు వైద్యుల సేవలకు గుర్తింపే కాకుండా మరింత ఉత్సాహంగా పనిచేయడానికి పునరుత్తేజాన్ని ఇస్తాయని, మా బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. గాంధీ ఆసుపత్రి ప్రతిష్టను మరింత పెంచడానికి అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ అధికారులు, సిబ్బంది, పారామేడికల్ సిబ్బంది అందరం కలసి సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడించారు. వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయకుమార్ చే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించి సన్మానించడం జరిగినది . ఈ సందర్భంగా పలువురికి పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ ,కోశాధికారి డాక్టర్ విజయకుమార్, లైన్స్ క్లబ్ క్లబ్ డైరెక్టర్ కోలేటి మారుతి , సీనియర్ జర్నలిస్టు లయన్ జబ్బార్ ఖాన్ , బొజ్జ రాజసాగర్ ముకుంద రాజన్న చోడవరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ :** యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించి తనకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని సొంత కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉన్నప్పటికీ తనకు సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. రేవంత్‌కు షోఆప్స్ ఎక్కువయ్యాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఎమ్మెల్యేనైన తనను సంప్రదించి ఉంటే తన నియోజకవర్గం నుంచి ఒక సభ్యుడినైనా బోర్డులో చేర్పించుకునేవాడినని, కనీస ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ఏకపక్ష పోకడలు నచ్చకనే నల్గొండలో జరిగిన ముఖ్యమంత్రి సభకు తాను వెళ్లలేదని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటున్నా తమకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. అసలు కాంగ్రెస్‌లో ఒరిజినల్ కాంగ్రెసోళ్లు ఎక్కడున్నారని, ఎక్కడెక్కడి నుంచో కొత్తవాళ్లు వచ్చి అంతా వాళ్లే నడుపుతున్నారని దుయ్యబట్టారు. సీనియర్లను ఎలా గౌరవించాలో కూడా తెలియడం లేదని, నాడు తెలంగాణ కోసం కొట్లాడిన ఒరిజినల్ లీడర్లు రోజురోజుకీ కనుమరుగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రేవంత్, భట్టి తలో మాట చెబుతున్నారు

**హైదరాబాద్ :** శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో అన్నదాతల అసలు సమస్యలను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఒకే సభలో పక్కపక్కనే కూర్చున్న రేవంత్, భట్టి విక్రమార్క వేర్వేరు లెక్కలు చెప్పారని హరీశ్ ఎద్దేవా చేశారు. రైతుల కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని భట్టి విక్రమార్క చెబితే... రేవంత్ రెడ్డి ఏకంగా రూ. 1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని... అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమో చెప్పాలని నిలదీశారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులే సుమారు రూ. 82 వేల కోట్లు అయితే, 2026 జూన్ నాటికే లక్షన్నర కోట్లకు పైగా ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల సమయంలో షరతులు లేని రూ. 2 లక్షల రుణమాఫీ అని ఓట్లు దండుకుని, తీరా అధికారంలోకి వచ్చాక కేవలం స్వల్పకాలిక రుణాలకే అది వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను నిలువునా ముంచడమేనన్నారు. ఇకనైనా ఫేక్ ప్రచారాలు ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో అన్నదాతలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

**గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిమ్స్ మెడికల్ కాలేజీ యాజమాన్యం ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కేక్ కట్ చేసి వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.అలాగే మెడికల్ విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యాభ్యాసం, లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో కష్టపడి చదువుకుని ప్రజలకు సేవ చేసే గొప్ప వైద్యులుగా ఎదగాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి అంకితభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు పేర్కొన్నారు.

## కేశకండన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టిడిపి నాయకుడు ధర్మతేజ



**కంబదూరు జూలై 1:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల మండల పరిధిలోని అండేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శేఖరప్ప ఆహ్వానం మేరకు, ఆయన మనవడు యస్విత్ శేఖర్ కేశకండన వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయం

**రమణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి**




**రామాపురం జూలై 01 ప్రజా జ్యోతి** రామాపురం మండలం బండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిగారి పల్లెకు చెందిన మాజీ ఎంపిటిసి రమణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి బుధవారం వెంకటరెడ్డిగారిపల్లెకు చేరుకుని రమణ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని తెలిపారు. రమణ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అవసరం: పద్మారావు

**శ్రీ మూర్తి గొల్ల ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయం**

**విద్యార్థులకు రూ. 20 వేలు విద్యాసామగ్రి పంపిణీ**

**ట్రస్ట్ ట్రస్టీ గొల్ల రాజు దంపతులకు ఘన సత్కారం**




**పోడూరు, (ప్రజా జ్యోతి), - జులై -01 :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు దాతల సాయం ఎంతో అవసరమని బిజెపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్ యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పోడూరు మండలం మట్టపరు శివారు బుల్లేటిగుంట మోడల్ స్కూల్ లో బుధవారం శ్రీ మూర్తి గొల్ల ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు రూ. 20 వేలు స్కాలర్ షిప్ లు, సర్టిఫికెట్లు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రంశెట్టి పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే పొందవచ్చని తల్లిదండ్రులకు సూచించారు. మట్టపర్రు మాజీ సర్పంచులు దొమ్మేటి శ్రీను, గోగులమండ రాంజీ అంబేద్కర్ వార్డు సభ్యులు, కస్తరించార్జ్ సిహెచ్ శివ జ్యోతి, ఎస్ఎంసి చైర్మన్ కొప్పాడి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందుపుచ్చుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ట్రస్టీ గొల్ల రాజు దంపతులను ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ కుటుంబ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జులై 01 (ప్రజా జ్యోతి)**తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష ఆధ్వర్యంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని సూర్య నారాయణ రెడ్డి ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. 20 కిలోల కేకు కట్ చేసి గజమాల తో సూర్యనారాయణ రెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి భవిష్యత్తు లో మరెన్నో పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సీమాంక్ హాస్పిటల్ లోని రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. తనకు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించడానికి వచ్చిన అందరితో సూర్యనారాయణ రెడ్డి ఆప్యాయంగా పలుకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జాసూర్యనారాయణ రెడ్డి అభిమానులు, జహంగీర్ యువసేన సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం: ఎమ్మెల్యే పితాని

**ఎన్నికల సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న సంక్షేమం అమలు**

**ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము రెట్టింపు**




**పోడూరు, (ప్రజా జ్యోతి), - జులై -01 :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూ టమి ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిషలు కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు. పోడూరులో బుధవారం అధికారులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత చూపుతోందని, పేదల సంక్షేమమే ధ్యేయం.. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి అప్పుల భారంతో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికే లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్ సొమ్మును అందించడం దేశానికే గర్వకారణం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను ప్రతీ లబ్ధిదారుడికి చేరవేయడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రశంసించారు. గత ప్రభుత్వం ప్రతీ ఏడాది 250 రూపాయలు పెంచుకుంటూ పించందారులను మోసం చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే పెంచిన పింఛన్లను ఒక్కసారిగా అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రతీ నెల ఒకటవ తేదీ నాటికి లబ్దిదా రులకు ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. ఆచంట నియోజకవర్గం అభివృధి బాటలో పయనిస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి గ్రామాల సమగ్ర ప్రగతికి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దశిక రామ్మోహనరావు, పోడూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తముడు (పురుషోత్తం), ఏఎంసి డైరెక్టర్ బండి సత్యనారాయణ, టిడిపి పోడూరు గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్ (కాశి), టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, టిడిపి తెలుగు రైతు విభాగం మండల అధ్యక్షుడు బొక్క సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ కుసుమే మోసేను, పోడూరు గ్రామ ఉపసర్పంచి శీలం జయరామకృష్ణ పోడూరు మండల సమైక్య అధ్యక్షురాలు కడలి నాగలక్ష్మి, నాయకులు రుద్రరాజు రామలింగరాజు, తిప్పా సత్యనారాయణ, జనసేన పోడూరు గ్రామ అధ్యక్షుడు బొక్క గణపతి, బిజెపి పోడూరు గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వరరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన ర్యాలీ




**లక్కిరెడ్డిపల్లి జూలై 01 ప్రజా జ్యోతి** డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లిసబ్ యూనిట్ పరిధి లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎస్ ప్రసాదు ఎండి జనరల్ మెడిసిన్ చక్రవర్తి సివిల్ సర్జన్ శివ ప్రసాద్, జి జయరామయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం మరియు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎస్ ప్రసాదు ఎండి జనరల్ మెడిసిన్ మాట్లాడుతూ ఈ జులై నెల ఒకటవ తారీఖు నుండి 31 తారీఖు వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవములు జరుగుచున్నవి. డెంగ్యూ అనేది ' ఏడిస్ ' దోమలు కుట్టడం వల్ల వచ్చే ప్రమాదకర వైరల్ జ్వరం. దీనివల్ల తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, ప్లేట్‌లెట్ల (రక్తకణాలు) పడిపోవడం జరుగుతాయి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దీనిని సులభంగా నివారించవచ్చు. డెంగ్యూ జ్వరం గురించి మీరు తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇక్కడ ఉన్నాయి డెంగ్యూ లక్షణాలు దోమ కుట్టిన 4 నుండి 10 రోజులలో ఈ క్రింది లక్షణాలు కనిపిస్తాయి: ఆకస్మికంగా వచ్చే అధిక జ్వరం (104-105 డిగ్రీల వరకు) .తీవ్రమైన తలనొప్పి మరియు కళ్ళ వెనుక నొప్పి. కీళ్ళు మరియు కండరాలలో భరించలేని నొప్పులు (ఎముకలు విరిగినట్లు అనిపించడం). వాంతులు, వికారం మరియు శరీరంపై ఎర్రటి దద్దుర్లు. దోమలు ఎక్కడ పెరుగుతాయి? ఈ దోమలు మురికి నీటిలో కాకుండా, స్వచ్ఛమైన నిల్వ ఉన్న నీటిలో మాత్రమే పెరుగుతాయి. కూలర్లు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మరియు కుండీలలో నిల్వ ఉండే నీరు వీటి నివాసాలు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీరునిల్వ ఉండకుండా చూసుకోవడం: ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండనివ్వకండి. దోమల నివారణ నిద్రపోయేటప్పుడు దోమల తెరలను ఉపయోగించండి. పూర్తి చేతులు, కాళ్ళు కప్పే దుస్తులు ధరించండి. దోమల మందులు: దోమలు కుట్టకుండా ఉండే క్రీములు లేదా లోషన్లు వాడండి. చికిత్స మరియు ఆహారం జ్వరం రాగానే సొంత వైద్యం చేసుకోకుండా, వెంటనే వైద్యుడిని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోండి. డెంగ్యూ సమయంలో శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. కాబట్టి, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మరియు మంచినీరు పుష్కలంగా త్రాగాలి. బొప్పాయి ఆకు రసం, కివీ పండు, మరియు దానిమ్మ తీసుకోవడం ద్వారా ప్లేట్‌లెట్ల సంఖ్యను వేగంగా పెంచుకోవచ్చు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధి, బోధకాలు వ్యాధి వంటి వ్యాధుల లక్షణాలు గురించి నివారణ చర్యలు గురించి ప్రజలకు ఆరోగ్య విద్యను బోధించడం జరిగినది., ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎన్.ఎస్ ప్రసాదు ఎండి జనరల్ మెడిసిన్ గారు చక్రవర్తి సివిల్ సర్జన్ గారు శివ ప్రసాద్ గారు ప్రభావతి హెడ్నర్స్ సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య ,ఆరోగ్య కార్యకర్త రాజేంద్రప్రసాద్. టీబీ సూపర్వైజర్ హరి ఆరోగ్య మిత్ర శ్రీనివాసులు , మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనంతో ముస్తాబైన బద్వేల్ నగరవనం.. ఘనంగా ప్రారంభం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 01( ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణ ప్రజలకు ప్రకృతి సోయగాలను చేరువ చేస్తూ అభివృద్ధి చేసిన బద్వేల్ నగరవనం బుధవారం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చంద్రమోహన్ , డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి , వైఎస్సార్ జిల్లా అటవీ అధికారి డి.యఫ్.ఓ రాజశేఖర్ బాబు లు హాజరై నగరవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నగరవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగరవనాన్ని సందర్శించి ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**బద్వేల్ నగరవనంలో ప్రత్యేక ఆకర్షణలు:**

సందర్శకుల కోసం ఆధునిక క్యాంటీన్
స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్.ఓ. వాటర్ సౌకర్యం
ఔషధ మొక్కలతో అభివృద్ధి చేసిన ఋషివనం
జ్యోతిష్య ప్రాధాన్యతతో రూపొందించిన నక్షత్రవనం
చిన్నారుల కోసం ఆకర్షణీయమైన చిల్డ్రన్స్ ప్లే జోన్
విశాలమైన పచ్చిక బయళ్లు (లాన్స్)
వివిధ వన్యప్రాణుల ప్రతిరూపాలతో వైల్డ్‌లైఫ్ పార్క్
సందర్శకులు విశ్రాంతి తీసుకునేందుకు అందమైన పగోడాలు
ప్రకృతి మధ్య నడకను ఆస్వాదించే ట్రెక్కింగ్ ట్రాక్
వివిధ రకాల మొక్కలతో కూడిన నర్సరీ
ప్రకృతి వైవిధ్యాన్ని ప్రతిబింబించే అనేక రకాల వనాలు

ఈ నగరవనం కుటుంబ సమేతంగా సందర్శించడానికి, విద్యార్థులకు ప్రకృతి గురించి అవగాహన పెంపొందించడానికి, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించడానికి ఒక ఉత్తమ కేంద్రంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు సూచనలు, మార్గదర్శకత్వంలో బద్వేల్ నగరవనం అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది. ప్రజలందరూ ఈ వనాన్ని సందర్శించి పరిశుభ్రతను పాటిస్తూ, మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ నగరవనం రూపుదిద్దుకోవడంలో మాజీ జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్(ఐ.యఫ్.ఎస్) దూరదృష్టి, ప్రణాళికాబద్ధమైన మార్గదర్శకత్వం, నిరంతర పర్యవేక్షణ, కృషి, అంకితభావం మరియు క్షేత్రస్థాయి కృషి విశేషంగా నిలిచాయని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. వీరి కృషి ఫలితంగానే బద్వేల్ నగరవనం నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చి బద్వేల్ పట్టణానికి ఒక ప్రత్యేక పర్యాటక, పర్యావరణ ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు నాయకత్వంలో నగరవనం మరింత అభివృద్ధి చెందుతూ ప్రజలకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంల బద్వేల్ యఫ్.ఆర్. ఓ నయూమ్ అలీ, మరియు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతిని ప్రేమిద్దాం... పచ్చదనాన్ని పరిరక్షిద్దాం... బద్వేల్ నగరవనాన్ని సందర్శించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది.

# జనసేన సంస్థాగత బలోపేతానికి జూలై 4న చింతూరులో కీలక సమావేశం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు హాజరు

## జనసైనికులు భారీగా పాల్గొనాలని రాపోలు కుమారస్వామి పిలుపు

**ఎటపాక, జూలై 1 (ప్రజాజ్యోతి):**జనసేన పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ నెల 4వ తేదీన చింతూరు మండల కేంద్రంలో ప్రతిష్ఠాత్మక సమావేశం నిర్వహించనున్నట్లు ఎటపాక జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాపోలు కుమారస్వామి తెలిపారు. బుధవారం పురుషోత్తపట్నం శ్రీరామ్‌నగర్ కాలనీలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి జనసేన పార్టీ అగ్రనేత, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఏజెన్సీ పరిధిలోని విలీన మండలాలైన ఎటపాక, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం ప్రాంతాలకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలు తమ సూచనలు, అభిప్రాయాలను నేరుగా పార్టీ అగ్రనాయకత్వానికి తెలియజేసేందుకు ఈ సమావేశం మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటాలను సమాచార సేకరణ కమిటీకి సమర్పించాలని సూచించారు. పనితీరు, నిబద్ధత ఆధారంగా రానున్న మండల కమిటీల్లో సముచిత ప్రాధాన్యత కల్పించనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ భవిష్యత్తు నిర్మాణం, సంస్థాగత బలోపేతానికి ఈ సమావేశం కీలకంగా మారనున్నందున ప్రతి జనసైనికుడు బాధ్యతగా హాజరై విజయవంతం చేయాలని రాపోలు కుమారస్వామి కోరారు.



# వృద్ధుల ఇంటివద్దకే పింఛన్..

# గన్నవరంలో ఘనంగా పంపిణీ

**టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నాం: బొల్లా పుల్లయ్య**





**ఎటపాక, జూలై 1 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం లోని గన్నవరం గ్రామంలో బుధ వారం సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య లబ్ధిదారులకు స్వయం గా పింఛన్లు అందజేశారు. గ్రామం లోని వృద్ధులు, వికలాంగులు, వితం తువుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఆయన, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా పుల్లయ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి......

**ఓటర్ల మ్యాపింగ్ వేగవంతం చేయాలి ........**

**పత్రాలను అందజేస్తున్న తహసీల్దారు .........**



**చాగలమర్రి , జులై 01( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్రోల్మెంట్ ఫారాల డిజిటలైజేషన్, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ పణీంద్రుడు బిఎల్ఓలను ఆదేశించారు. చాగలమర్రి పట్టణంలోని ఎస్టి కాలనీలో సర్ కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేయడంతో పాటు, పాత ఓటర్ల జాబితాలో నమోదైన చిరునామాలో ఓటరు లేకపోతే వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్‌ను త్వరగా పూర్తి చేసి, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించి నూరు శాతం పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.

# ఎన్టీఆర్ భరోసా ఫించన్ ద్వారా పేదలకు ఆసరా

**- అర్హులైన పార్టీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రామ్ పంచాయతీ చిన్న లంకపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొని లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ,ఆసరా లేని వారికి ఎన్టీఆర్ భరోసా పథకం దార ఆర్థిక ఆసరా కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాళ్ల లో అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడికే దక్కుతుందన్నారు. గత వైసిపి హయంలో అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక తిరిగి గాడిలో పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ లంక రామారావు లంక రమణ లంకవరం కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చీకట్లో కేజీబీవీ.. నీళ్ల కోసం బోరింగ్ బాట!

## కూనవరం కస్తూర్బా హాస్టల్‌లో విద్యుత్ అంతరాయం.. తాగునీటి కోసం అవస్థలు

## జనరేటర్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్



**కూనవరం, జూలై 1 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్‌లో మంగళవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ లేకపోవడంతో నీటి మోటారు పనిచేయక హాస్టల్‌లో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో బుధవారం ఉదయం హాస్టల్ సిబ్బంది గ్రామంలోని చేతిపంపు (బోరింగ్) వద్దకు వెళ్లి బిందెలతో నీటిని మోసుకొచ్చి విద్యార్థినుల అత్యవసర అవసరాలను తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉక్కపోత వాతావరణంలో విద్యుత్ లేకపోవడం, తాగడానికి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా నీరు అందుబాటులో లేకపోవడంతో బాలికలు తీవ్ర అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి నుంచి విద్యుత్ లేక హాస్టల్ మొత్తం చీకట్లోనే ఉండటంతో విద్యార్థినుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థినుల దైనందిన జీవనం అస్తవ్యస్తంగా మారిందని పేర్కొంటున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ, బాలికల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా హాస్టల్‌కు శాశ్వత ప్రాతిపదికన జనరేటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి విద్యుత్, తాగునీటి సమస్యను పరిష్కరించి విద్యార్థినులకు ఇబ్బందులు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ద్రోణాచార్య నగర వనం ప్రారంభోత్సవం



**డోన్ (ప్రజా జ్యోతి) జూలై 1** డోన్ పట్టణంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సుమారు 115 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ద్రోణాచార్య నగర వనంను గౌరవనీయులు డోన్ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిప్రారంభించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నగర వనాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.నగర వనంలో అత్యాధునిక వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్ మార్గాలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, విశ్రాంతి కోసం సీటింగ్ ఏర్పాట్లు, విస్తృతంగా మొక్కల పెంపకం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఉదయం, సాయంకాలం, స్కూలు సెలవు రోజుల్లో ,కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపేందుకు ఈ వనం ఉత్తమ ప్రదేశంగా మారుతుందని అన్నారు.ప్రజల సూచనలకు అనుగుణంగా నగర వనంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, త్వరలోనే మినీ డీర్ పార్క్,అదనపు వినోద, పర్యాటక ఆకర్షణలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి ప్రాంతానికి పచ్చదనం అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదిరులు పాల్గొని నగర వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# సెయింట్ పాల్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థి సంఘం నాయకుల మీద దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని వ్యతిరేకించండి

**ప్రశ్నించే గొంతుల మీద దాడులకు తెగబడితే ప్రతిఘటిస్తాం**

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెయింట్ ఫాల్ హైస్కూల్ నడుపుతున్న దానిమీద విచారణ జరిపించాలి**

**గుంతకల్లు జూలై1 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఆలూరు రోడ్డు రామిరెడ్డి కాలనీ పై భాగంలో సెయింట్ ఫాల్ హై స్కూల్ ను ఫాదర్ స్టీఫెన్ జోసఫ్ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి మత ప్రాతిపదికన స్కూల్ ను నడపడం జరుగుతున్నది. సెయింట్ ఫాల్ స్కూల్ క్రైస్తవ మిషనరీ ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రే షన్ చేయించి అన్ని కుల మతాల పిల్లలకు న్యాయమైన విద్యను అందిస్తూ సాధారణ ఫీజులు తల్లిదండ్రుల నుండి వసూలు చేయవలసి ఉన్నది. కానీ నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం కార్పొరేట్ స్కూలుకు దీటుగా సెయింట్ పాల్ స్కూల్ యాజమాన్యం ఫీజులు అధిక మొత్తములో తల్లిదండ్రుల నుండి వసూలు చేయడం జరుగుతున్నది. స్కూల్ ప్రాంగణంలో దాదాపు గా ఐదారు కోట్లు ఖర్చుపెట్టి చర్చిని నిర్మించడం స్కూల్లో క్రిస్టియన్ మత పద్ధతులను పిల్లలకు నేర్పించడం స్కూల్ కు సంబంధించి నామమాత్రం గా పరిమిషన్లు తీసుకొని విద్యాశాఖ, మున్సిపల్ పర్మిష న్లు లేకోకుండా స్కూల్ నడపడం జరుగుతున్నది. అక్కడ పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి క్రైస్తవ మిషనరీ స్కూల్ అని తక్కువ శాలరీలు ఇస్తూ వారితో మతం పేరు చెప్పి గొడ్డు చాకిరీని చేయించు కోవడం జరుగుతున్నది. ఈ విషయాలన్నీ తెలిసి వీటన్ని టికీ వ్యతిరేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు స్కూలు దగ్గర మంగళవారం రోజున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఫాదర్ స్టీఫెన్ జోసెఫ్ స్కూల్ పిల్లల తల్లిదండ్రులను స్కూల్ సిబ్బందిని రెచ్చగొట్టి భౌతిక దాడులు చేసే విధంగా ఉసిగొల్పడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము, సెయింట్ పాల్ హై స్కూల్ యాజమాన్యం ఫాదర్ స్టీఫెన్ జోసెఫ్ తన రౌడీయిజం ద్వారా పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల నాయకుల మీద అనుచితంగా మాట్లాడి దాడులను చేయిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ప్రతిఘటన ఉంటుందని హెచ్చరిస్తున్నా ము. ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ నిబంధన లు అనుసరించి సెయింట్ ఫాల్ స్కూల్ ను నడుపుకోవా ల్సిందిగా తెలుపుతున్నాము, లేకపోతే ప్రజా ఆందోళన కార్యక్రమాల ద్వారానే స్టీఫెన్ జోసఫ్ కు బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాము. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సెయింట్ ఫాల్ స్కూల్ ని నడుపుతున్న దానిమీద విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము, లేకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ హెచ్చరించా రు.

# వైద్యుల సేవలు సమాజానికి అమూల్యం

# డాక్టర్ పత్తి హిమబిందు




**గుంతకల్లు జూలై 1 (ప్రజా జ్యోతి):** జాతీయ డాక్టర్ దినోత్సవాన్ని పురస్కరించు కుని గుంతకల్లు లోని సరోజినీ నాయుడు మున్సిపల్ బాలికల ఉన్నంత పాఠశాల లో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించి న కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వైద్యులను శాలువాలు, మొక్కలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్య మని, ప్రజల కోసం నిస్వార్థం గా సేవలందిస్తున్న ప్రతి వైద్యు డికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దనాపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**-- వృద్ధులకు స్వయంగా పెన్షన్ అందజేసిన ఎంపీపీ**

**-- యూనిట్ ఇన్చార్జి సమావేశంలో పాల్గొని నాయకులకు దిశానిర్దేశం**

**-- ఎస్సీ సామాజిక భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీపీ బుజ్జి**



**కాకినాడ జిల్లా జులై 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పాల్గొన్నారు.జూలై నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు.ఆలాగే తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ప్రతి మొదటి బుధవారం నిర్వహించే యూనిట్ ఇంచార్జ్ సమావేశం మైరాల కనకారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎంపీపీ బుజ్జి పాల్గొని నాయకులతో కలిసి పలు విషయాలు చర్చించారు.అలాగే గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఎస్సీ సామాజిక భవన పనులను ఎంపీపీ పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ రామరాజు వర్మ,నాయకులు సుంకర సత్యనారాయణ,గ్రామ ప్రజాప్రతినిధులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన శ్రేణులంతా.. చింతూరుకు కదలిరండి!

**ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు హాజరుతో కీలక సమావేశం**

**జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొనాలని కొమ్ము వెంకటేష్ పిలుపు**



**ఎటపాక, జూలై 1 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ భారీ సమాయత్త సమావేశానికి ఎటపాక మండలంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో చేపడుతున్న ఈ కార్యక్రమం రాజకీయంగా కొత్త విధానానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తల అభిప్రాయాలు, సూచనలకు అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తోందని, ఈ సమావేశం అందుకు మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. సమావేశానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు జిరాక్స్, సభ్యత్వ గుర్తింపు కార్డు (ఐడీ) జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో వెంట తీసుకురావాలని సూచించారు. ఎటపాక మండలంలోని 21 గ్రామ పంచాయతీల నుంచి జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కొమ్ము వెంకటేష్ కోరారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీ లక్ష్యంగా ప్రజలందరూ సహకరించాలి

**-- ఎంపీడీవో బి. కిరణ్ మోహన్ రావు**




చెన్నూరు మండల పరిధిలోని బయనపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం--1994 మరియు 791 ప్రకారం జూలై 1 గ్రామసభ ను గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో శ్రీ.బి. కిరణ్ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామసభ గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన వేదిక అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలు, గ్రామ అవసరాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.అలాగే బయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వాటికి బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు, స్టీల్ మరియు గాజు పాత్రలు వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. గ్రామంలోని దుకాణదారులు ప్లాస్టిక్ సంచులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటా చెత్తను తడి--పొడి వ్యర్థాలుగా వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపే విధంగా గ్రామస్థులు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.గ్రామసభలో గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, ఆరోగ్యం, విద్య, ఉపాధి హామీ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించి ప్రజల నుంచి వినతులు, సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.ఎంపీడీవో, చెన్నూరు

## సంక్షేమ పథకాల అమలు టిడిపికే సాధ్యం........

**పింఛన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు ........**




**చాగలమర్రి , జులై 01( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** సంక్షేమ పథకాల అమలు ఒక్క టిడిపి పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని టిడిపి నాయకులు రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌భాష, పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని పలు కాలనీలలో బుధ వారం ఇంటిం టికి వెళ్ళి పింఛన్లను పంపిణీ చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుసేన్ వలి, షరీఫ్,మౌళాలి,మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్,జెట్టి నాగరాజు వెంకటయ్య (గాంధీ), ఖలీల్,రాజేంద్ర జల్సా గౌస్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవలే ప్రభుత్వ ఉద్యోగికి శాశ్వత గుర్తింపు

**పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ షేక్షావలికి ఘన వీడ్కోలు**

**బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు**



**బేతంచెర్ల: జూలై 1,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగి పదవిలో ఉన్నంతకాలం ప్రజలకు అందించే సేవలే అతనికి సమాజంలో శాశ్వత గుర్తింపును తీసుకువస్తాయని బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు అన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం కలిగిన ఉద్యోగి పదవీ విరమణ తర్వాత కూడా ప్రజల మన్ననలు, సహచరుల గౌరవాన్ని పొందుతారని పేర్కొన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన షేక్షావలి మంగళవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్షావలిని శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను ప్రశంసించారు.షేక్షావలి తన సేవా కాలమంతా పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని సీఐ కొనియాడారు. ప్రతి బాధ్యతను నిబద్ధతతో పూర్తి చేస్తూ సహచరులతో సత్సంబంధాలు కొనసాగించారని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. ఉద్యోగ జీవితంలో సంపాదించుకునే గొప్ప సంపద పదవులు కాదని, ప్రజల విశ్వాసం, సహచరుల ప్రేమాభిమానాలేనని పేర్కొన్నారు.పదవీ విరమణ అనేది ఉద్యోగానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని సీఐ అన్నారు. ఇకపై షేక్షావలి సంపూర్ణ ఆరోగ్యంతో, కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం షేక్షావలి మాట్లాడుతూ, తన సుదీర్ఘ సేవా ప్రయాణంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచర పోలీసు సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శాఖ తనకు క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యత వంటి విలువలను నేర్పిందని, పోలీసు ఉద్యోగిగా పనిచేయడం జీవితంలో గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని షేక్షావలిని అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

# ఏలేశ్వరంలో సత్యదేవుని కళ్యాణ వైభవం ఆరో రోజు భక్తులకు భారీ అన్నదానం

--తొలి రోజు ఎమ్మెల్యే సత్యప్రభ పట్టు వస్త్రాల సమర్పణ.

--ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యప్రభ చర్యలు

--మూది నారాయణ స్వామి,బొదిరెడ్డి గోపి

--అన్నవరం ఈవో,చైర్మన్ లకు సత్యదీక్ష ప్రచార కర్త నల్లమల్ల కృష్ణబాబు కృతజ్ఞతలు





**కాకినాడ జిల్లా జూలై 1 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దత్తత ఆలయమైన కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి.మహోత్సవాల తొలి రోజు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉత్సవాల అనంతరం ఆరో రోజు అన్నవరం దేవస్థానం నుంచి తీసుకొచ్చిన అన్నప్రసాదాన్ని సుమారు రెండు వేల మంది భక్తులకు వితరణ చేశారు. అన్నవరం దేవస్థానం వేద పండితులు,ఆలయ అర్చకుడు పొన్నూరు సత్యనారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు, వేద ఆశీర్వచనాలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ నాయకులు మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపి మాట్లాడుతూ వరుసగా ఆరో ఏడాది అన్నప్రసాద ఏర్పాట్లు చేసిన అన్నవరం దేవస్థానం ఈవో సూర్య చక్రధర్ రావు,చైర్మన్ ఐ వి రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో ఆలయ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని,ఆలయం వెనుక భాగంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం స్వామివారు కలలో దర్శనమిచ్చి కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయాలని సూచించారని తెలిపారు.ఆ విషయాన్ని దేవస్థానం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అప్పటి నుంచి ప్రతి ఏడాది కళ్యాణోత్సవాల అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ,శ్రీ అనంతలక్ష్మి శ్రీ సత్యనారాయణ స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మహిళా సేవకులు పాల్గొని సేవలందించారు.

## జూలై 2న చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)" పథకం ఘన ప్రారంభం

భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, జూలై 2, 2026 ఉదయం 11.00 గంటలకు చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో జన్ సమ్మేళన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీ కిరణ్ మోహన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీలో వి బి జీ రాంజీ కింద ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, ఉపాధి శ్రామికులు , స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక జన్ సమ్మేళనం నిర్వహించబడుతుందని తెలిపారు.తిరుపతిలో నిర్వహించే జాతీయ స్థాయి ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ గౌరవ మంత్రి పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా లబ్ధిదారులు, ఉపాధి శ్రామికులతో ప్రత్యక్షంగా సంభాషించనున్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 125 రోజుల ఉపాధి హామీ, గ్రామపంచాయతీ ఆధారిత ప్రణాళిక, డిజిటల్ పారదర్శకత, పనిస్థలాల్లో కల్పించే సౌకర్యాలు, గ్రామాభివృద్ధి పనులు, వికసిత్ గ్రామ




పంచాయతీ ప్రణాళిక విజయగాథలు మరియు అభివృద్ధి ఆస్తుల ప్రదర్శన వంటి అంశాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు."గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన మరియు ప్రజల జీవనోపాధి మెరుగుదలే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు" అని ఎంపీడీవో శ్రీ కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని ప్రత్యేక అధికారులందరూ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ సిబ్బంది, వెలుగు సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

# కష్టపడే ప్రతీకార్యకర్తకు మంచి అవకాశం!..

**అధిష్టానం నిర్ణయం అద్భుతం!..**

**మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**

**వి.ఆర్.పురం,జులై1(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆలోచనమాది,అవకాశం మీది,జనసేనపార్టీ కోసం కష్టపడే ప్రతీకార్యకర్తకు న్యాయం చేసేందుకు జనసేనపార్టీ ఎప్పుడూ ముందే ఉంటుందని,ఆపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టంచేశారు.బుధవారం,ఆపార్టీ వీరమహిళ బాగుల ప్రమీలరాణి,అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మాట్లాడుతూ!శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు, ఈనెల4 తారీకున శనివారం, చింతూరు వస్తున్నారని,పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు, జనసేన పార్టీ నాయకులు తరలిరావాలని, పిలుపునిచ్చారు. జిల్లాస్థాయి, పార్లమెంట్, మండల, నియోజక వర్గ,కమిటీల్లో పనిచేయాలనే ఉత్సాహవంతులు అందరూహాజరై తమ,తమ,అభిప్రాయాలను వ్యక్తంచేయాలని కోరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతీకార్య కర్తల కృషిచేయాల్సిన అవసరం ఎంతైనాఉందని తెలిపారు.



శాసన మండలి సభ్యులు మీఅభిప్రాయాలు నేరుగా తెలుసుకు నేందుకు అభిప్రాయ సేకరణ చేస్తారని వివరించారు. ఇది మన కష్టాన్ని గుర్తించే సమయం వచ్చిందని, ప్రతీఅభిమాని, ప్రతీకార్యకర్త నిరంతరం ప్రజల్లో ఉంటూ చెమటోడ్చిపనిచేసి ఏజెన్సీ గ్రామాల్లో జనసేన పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకోసం పనిచేయాలని మీకుంటే నేరుగా శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు,కు విన్నవించుకునే అద్భుతమైన అవకాశం మీకు మాత్రమే సాధ్యమని సూచించారు.మీకష్టానికి తగిన గుర్తింపు పార్టీఅధిష్టానం నేరుగా అవకా శం కలిపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వేదిక త్వరలో తెలియజేస్తామని చెప్పారు

**పార్టీలో పనిచేయాలని తపన ఉన్నవారు!...**

నేరుగా శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు, సంప్రదించాలని వివరించారు.(1:-మీ బయోడేటా,పార్టీ లో మీరు చేసిన కార్యక్రమాలు, ఉంచాలని సూచించారు. (2:-మీరు పార్టీలో పాల్గొన్న పేపర్ క్లిప్పింగ్స్,సోషల్ మీడియా పోస్టులు ఉంటే సమర్పించాలని కోరారు.(3:-మీరు మీ,మీ, గ్రామాల్లో, లేదా మండల కేంద్రాల్లో,పార్టీ కోసం ఏం, ఏం, కార్యక్రమాల్లో పాల్గొన్నారో వివరించాలని పేర్కొన్నారు.మన చింతూరు లో ఈనెల 4 తారీకు శనివారం ప్రతీకార్యకర్త,శాసన మండలి సభ్యులు, కొణిదెల నాగబాబు,హాజరయ్యే సమావేశానికి రావాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిగూడెంలో నూతన పెన్షన్!..

**ఎం.పి.డి.వో జగన్నాధ రావు,సారధ్యంలో!..**

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,చేతుల మీదుగా!..**

**వి.ఆర్.పురం,జులై1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, మండలంలోని వడ్డిగూడెం, పంచాయతీచెందిన రాయల కాంతమ్మ,కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు కావడం జరిగిందని, వరరామచంద్రాపురం, ఎం.పి.డి.వో,జగన్నాధరావు,స్పష్టం చేశారు.బుధవారం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చేతుల మీదుగా ఈనూతన పెన్షన్ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వమంటే బడుగు బలహీనవర్గాలకు,పేదకుటుంబాలకు అండగా ఉంటుందని,చెప్పారు. ఈపంపిణీ కార్యక్రమంలో



యూనిట్ ఇన్చార్జ్ బొర్రా నరసింహారావు,సూరిబాబు, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, శివాలయం చైర్మన్ బొర్రా ఆదినారాయణ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాజుల కొలుపును విజయవంతంచేసిన ప్రతీఒక్కరికీ!..





**ధన్యవాదాలు!..**

**రాజులస్వామి జాతర కమిటీ!..**

**వి.ఆర్.పురం,జూలై1(ప్రజాజ్యోతి ప్రతినిధి)**నాయకపోడు,కొండరెడ్లు కలిసి రెండుతెగలు,ఆచార సాంప్రదాయాలు ప్రతిబింబించేలా, మేళతాళాలతో డప్పుచప్పుళ్లతో,సన్నాయి మేళాలతో,11 రోజుల పాటు రెండు గిరిజనతెగల ఆచారాలు ఉట్టిపడేలా,కొర్రాజుల,సార్లమ్మ కొలుపు జాతరను విజయవంతం చేసిన ప్రతీఒక్కరికీ సుదూర ప్రాంతాలనుంచి వచ్చినభక్తులకు,రాజులు స్వామి (కొర్రాజులు) జాతర కమిటీ ధన్యవాదాలు తెలిపారు.బుధవారం వరరామ చంద్రాపురం,మండలం రేఖపల్లి గ్రామంలో శ్రీరాజులస్వామి, వారి నగిరి (గుడి )వద్ద పోలవరం జిల్లా ఆదివాసీ నాయక పోడు,సేవ సంఘం పోలవరం జిల్లా,పెద్దలు ఆదివాసీ నాయపోడు కుల పెద్దలు శ్రీరాజుల స్వామి,వారి ప్రధాన పూజారి, మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోరాజుల నగిరి( గుడి )వద్ద పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీరాజులు స్వామి,ఆలయ ప్రధానపూజారి గ్రామపెద్దలు ఆలయకమిటీ సభ్యులు మాట్లాడుతూ,గత నెల అనగా జూన్ 20వ తారీకు నుంచి జూన్ 30 వరకు రేఖపల్లిగ్రామంలో గిరిజన తెగలు నాయకపోడు, కొండరెడ్లు,కలిసి రెండుతెగల ఆచార సాంప్రదాయాలు ఉట్టిపడేలా మేళతాళాలతో డప్పు చప్పులతో రూంజలు తో 11 రోజుల పాటు,జరిగిందని అన్నారు.రెండు గిరిజనతెగల ఆచార సాంప్రదాయ ఉట్టిపడేలా శ్రీరాజుల కొలుపులు నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ జాతరపేరుకి గిరిజన జాతర అయినప్పటికీ అన్నిసామాజిక వర్గాలవారు తమ ఇంట్లో పండుగలా జరువుకున్నారని ఇదొక అద్భుతమైన కార్యక్రమ మని పేర్కొన్నారు.ఈ జాతరకు ఆర్థిక సహాయ సహాకారాలు అందించిన పెద్దలకు,రేఖపల్లి, గ్రామస్థులకు జాతరను వీక్షించడానికి వచ్చిన బాలల హాక్కుల కమిషన్ సభ్యులుకు, చింతూరు డివిజన్ అధికారులుకు, వరరామచంద్రాపురం,మండలం ఫారెస్ట్, రెవిన్యూ, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, అధికారులకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు జరగకుండా భారీఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసి,భద్రత కల్పించిన,ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్,వరరామచంద్రాపురం, కూనవరం, మోతుగూడెం,సబ్ ఇన్స్పెక్టర్స్,కి సిబ్బందికి ఈ యొక్క జాతరను తమయొక్కప్రసార సాధనాల ద్వారా పేపర్లో,మీడియా, అద్భుతమైన ప్రచారం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలువుతున్నామని వివరించారు.శ్రీరాజుల స్వామి, కమిటీ, రేఖపల్లి గ్రామపెద్దలు ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపామని చెప్పారు.ఈసమావేశంలో నాయక పోడు కొండరెడ్లు, తదితరులు హాజరయ్యారు.

# తోవి గ్రామంలో కందుల (రెడ్‌గ్రామ్) విత్తనాల పంపిణీ కార్యక్రమం



**కౌతాళం, జులై 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం తోవి గ్రామంలో బుధవారం రోజున కందులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 2026 -- వర్షాధార వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి మరియు వాతావరణ మార్పులను తట్టుకునేలా స్థానిక రైతులకు భరోసా కల్పించడానికి తోవి గ్రామంలోని రైతు భరోసా కేంద్రం (ఆర్బికే) వద్ద కందుల విత్తనాల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ ఉద్యానవన అధికారి (విలేజ్ హార్టికల్చర్ ఆఫీసర్), స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తోవి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో స్థానిక చిన్న, సన్నకారు రైతులకు మేలు రకము, అధిక దిగుబడినిచ్చే ధృవీకరించబడిన కంది విత్తనాలను నేరుగా అందజేశారు.విత్తన పంపిణీ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు అంతర పంటల సాగు విధానం,విత్తన శుద్ధి మరియు సరైన యాజమాన్య పద్ధతులపై వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల కంటే కందులు వంటి పప్పుధాన్యాల పంటలు ఎంతో మేలైన ప్రత్యామ్నాయమని అధికారులు పేర్కొన్నారు. విత్తనాలను సకాలంలో అందించడం పట్ల తోవి గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఎల్ నినో ప్రభావ సమయంలో పంట వైవిధ్యం గ్రామ ఉద్యానవన అధికారి వివరణ ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన అధికారి (విలేజ్ హార్టికల్చర్ ఆఫీసర్ - వి ఎచ్ ఓ) మాట్లాడుతూ,ఎల్ నినో ప్రభావం వల్ల రుతుపవనాలు బలహీనపడి,వర్షాలు సకాలంలో పడక కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇటువంటి విపత్కర సమయాల్లో ఒకే రకమైన పంట (మోనోకల్చర్) కాకుండా వివిధ రకాల పంటలను సాగు చేయడం (క్రాప్ డివర్సిటీ) ఎంతో ముఖ్యం అని ఆయన రైతులకు వివరించారు.పంట వైవిధ్యం యొక్క ముఖ్య విశేషాలు ఉద్యానవన పంటల సాగు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో పండే తోటల పెంపకం లేదా కూరగాయల సాగు చేపట్టడం ద్వారా ఎల్ నినో వంటి కరువు కాలంలో కూడా స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఉద్యానవన అధికారి సూచించారు.రక్షక కవచంగా కరువు పంటలు వరి లేదా పత్తి వంటి పంటలకు ఎక్కువ నీరు అవసరం.వీటికి బదులుగా లోతైన వేరు వ్యవస్థ కలిగిన కందులు వంటి పంటలను వేయడం ద్వారా ఇవి తక్కువ నీటితో,ఎక్కువ రోజులు వర్షం లేకపోయినా తట్టుకుని నిలబడతాయి.ఆర్థిక భద్రత వర్షాభావం వల్ల ప్రధాన పంట దెబ్బతిన్నప్పటికీ, పొలంలో వేసిన ఇతర అంతర పంటలు లేదా ప్రత్యామ్నాయ ఉద్యానవన పంటల ద్వారా రైతుకు కనీస ఆదాయం లభిస్తుంది మరియు పెట్టుబడి నష్టం కాకుండా ఉంటుంది.భూమి సారం,తేమ సంరక్షణ: కంది లాంటి పప్పుధాన్యాల పంటలు గాలిలోని నత్రజనిని భూమిలోకి స్థిరీకరిస్తాయి. ఇది రసాయన ఎరువుల ఖర్చును తగ్గించడమే కాకుండా భూమిలో తేమను ఎక్కువ కాలం నిలిపి ఉంచుతుంది.తెగుళ్లు మరియు కీటకాల నియంత్రణ: ఎల్ నినో వల్ల వచ్చే వాతావరణ మార్పులు కొత్త రకం తెగుళ్లకు కారణమవుతాయి. పొలంలో ఒకే పంట కాకుండా రకరకాల పంటలు ఉన్నప్పుడు కీటకాల వ్యాప్తి తగ్గి, పంట నష్టం అదుపులో ఉంటుంది అని తెలిపారు.

## విద్యే ప్రధాన ఆయుధం.. ఐక్యతే మన బలం



ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి'గో టు విలేజ్' కార్యక్రమం

**హోళగుంద, జూలై 01, ప్రజా జ్యోతి న్యూస్ –** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన "గో టు విలేజ్" (గ్రామాల్లోకి ఎమ్మార్పీఎస్) కార్యక్రమం మండలంలో విజయవంతంగా సాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం హోళగుంద మండల పరిధిలోని హెబ్బటం క్యాంపు, నాగరకన్వి, మార్లమడికి గ్రామాలలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు విస్తృతంగా పర్యటించి, ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎస్పీ జిల్లా నాయకులు పకీరప్ప మాదిగ, మండల అధ్యక్షులు సి.హెచ్. దేవప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎస్. కెంచప్ప మాదిగ, డివిజన్ అధ్యక్షుడు పంచగుండు వెంకటేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**విద్యే ప్రధాన ఆయుధం.. ఐక్యతే మన బలం**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాదిగ జాతి సమగ్ర అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల్లో స్థిరపడేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.కులం, పార్టీ, వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి మాదిగలందరూ ఐక్యంగా నిలబడినప్పుడే హక్కులు,మన గౌరవం సాధ్యమవుతాయనీ, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మనం బలపడినప్పుడే జాతికి నిజమైన గుర్తింపు లభిస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

**జూలై 7న ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

ఈ నెల 7వ తేదీన జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలో పండుగలా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి మాదిగ కుటుంబం ఈ వేడుకల్లో భాగస్వాములై, జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా కార్యక్రమాలను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగరకన్వి వెంకటేష్, పల్లి ఈరన్న, హనుమప్ప, కోయిలతోట నాగరాజ్, గ్రామ కమిటీ నాయకులు ప్రసాద్, ఉలగప్ప, మధుగప్ప, శివప్ప, శాంతప్ప, చంద్రప్ప, శేఖర్, హనుమంతు, ఈరన్న, నాగరాజు, రాముడు, మహేష్‌లతో పాటు ఆయా గ్రామాల పెద్దలు, యువకులు, మహిళలు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతగిరి గ్రామ సచివాలయంలో ప్రత్యేక గ్రామసభ,



**అనంతగిరి మండలం. జూలై 1.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి పంచాయతీ. అనంతగిరి సచివాలయ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దేవా అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. నిర్వహణలో భాగంగా అమలాగూడ, మద్దిగరువు, పి. వి టి.జి గ్రామాలు తేనెపుటు, తలారిపాడు, మౌలిక వసతులు కల్పించాలని బుధవారం జరిగిన గ్రామ సభలో ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు వినతి పత్రాలు సమర్పించి ఉన్నారు, ముఖ్యంగా అమలాగూడ గ్రామంలో రహదారి మంచినీళ్లు సమస్య తీర్చాలని, అలాగే మద్దిగరువు గ్రామంలో బోరు నిర్మించాలని, బారోజోల గ్రామంలో మధ్యలో విడిచిపెట్టిన రోడ్డును బీ.టి రోడ్డుగా నిర్మించాలని, అనంతగిరి పెద్దూరు గ్రామంలో నిర్మించిన బోరును వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వం కొత్త చట్టం ప్రకారం వి.బి.జి రాంజీ, పదకం ప్రకారం పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రతి ఒక్కరికి సకాలంలో పనులు కల్పించాలని, పీ.హెచ్సీ కాలనీలో డ్రైనేజీ, కరెంటు స్తంభాలు మార్చాలని ఆ గ్రామస్తులు గ్రామ సభలో ఫిర్యాదు చేసి ఉన్నారు.పంచాయతీ పరిధిలో మొండి జాశీగూడా గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హౌసింగ్ ఏ.ఈ నాగేశ్వరరావు. ఉపాధి హామీ అధికారి నాయుడు. వెలుగు ఏ.పీ.ఎం సచివాలయ సిబ్బంది. అనంతగిరి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్రావు.రంజిత్ ప్రజలు పాల్గొన్నారు. అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం చిత్రంలో చూడవచ్చు

## ఎస్టీ రైతులకు చిరుధాన్యాలు సాగుపై శిక్షణ

-- బయోఫోర్టిఫైడ్ సజ్జ విత్తనాల పంపిణీ

- డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఆలూరు, జూలై 1(ప్రజా జ్యోతి ):** ఆలూరు తాలూకా అరికెర గ్రామం, అరికెర తాండాలో భారతీయ చిన్నధాన్యాల పరిశోధన సంస్థ సహకారంతో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) రైతులకు చిన్నధాన్యాల సాగుపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు -04 బయోఫోర్టిఫైడ్ సజ్జ విత్తనాలతో పాటు చేతి స్ప్రేయర్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ,ూదీఎ-04 సజ్జ రకం జింక్, ఐరన్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే బయోఫోర్టిఫైడ్ రకమని తెలిపారు. ఈ రకం సుమారు 90 రోజుల పంటకాలం కలిగి ఉండి, అనుకూల పరిస్థితుల్లో ఎకరానికి 10--12 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇచ్చే సామర్థ్యం ఉందని వివరించారు.ప్రస్తుత వర్షాభావం, ఆలస్యమైన వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు స్వల్పకాలిక పంటలు, స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలని సూచించారు. అలాగే కంది, ప్రత్తి వంటి ప్రధాన పంటలతో పాటు చిన్నధాన్యాలను అంతర పంటలుగా సాగు చేయడం ద్వారా ఒక పంటలో నష్టం వచ్చినా మరో పంట ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ చంద్రారాయుడు, భారతీయ చిన్నధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు అరికెర గ్రామం, అరికెర తాండాకు చెందిన ఎస్టీ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొందూరు రైల్వే స్టేషన్లో తప్పిన పెను ప్రమాదం

- తెగిపడిన విద్యుత్ వైర్లు
- నిలిచిన రైళ్లు , రాకపోకలకు అంతరాయం
- అప్రమత్తమైన రైల్వే సాంకేతిక సిబ్బంది
- యుద్ధప్రాతిపదకన తెగిపోయిన వైర్లను పునరుద్ధరించిన సిబ్బంది




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు రైల్వే స్టేషన్‌లో బుధవారం ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. స్టేషన్‌లోని రెండవ నంబర్ ప్లాట్‌ఫారమ్ వద్ద రైళ్లకు విద్యుత్ సరఫరా చేసే మెయిన్ ఓవర్‌హెడ్ విద్యుత్ వైర్లు ఒక్కసారిగా తెగి కింద పడిపోయాయి. దీంతో భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వెళ్లే రైల్వే ట్రాక్‌పై ఈ వైర్లు పడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వైర్లు తెగిపడిన సమయంలో ప్లాట్‌ఫారమ్‌పై ప్రయాణికులు ఉన్నప్పటికీ, ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన కారణంగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలాస ఈఎంయు సర్వీసుతో పాటు పలు ముఖ్యమైన రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి.ఓవర్ హెడ్ విద్యుత్ వైర్లు తెగిన్నట్లు గమనించిన స్టేషన్ మాస్టర్ వెంటనే అప్రమత్తమయ్యారు.సమాచారం అందుకున్న రైల్వే సాంకేతిక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తెగిపోయిన వైర్లను పునరుద్ధరించే పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ,రైళ్ల రాకపోకలను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకున్నారు.

## నేటి నుంచి 'వీబీ జీ రామ్ జీ' పనులు ప్రారంభం

ఎంపీడీవో సూర్యనారాయణ




**కంబదూరు జూలై 1:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** స్వగ్రామంలోనే ఉపాధి కల్పించి, వలస నివారణ కోసం 2006 వ సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిందని, ఐతే ఆ పథకం స్థానం లో జూలై 2 నుంచి ( రేపటి నుంచి ) విభీ -గ్రామ్ -జీ పేరుతో ఉపాధి హామీ పనులకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని కంబదూరు ఎంపీడీవో సూర్యనారాయణ బుధవారం మీడియాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో వీబీ - గ్రామ్ - జీ పనులు చేపడతామని ఆయన తెలిపారు..గతంలో 100 రోజులు ఈ పథకంతో పని కల్పిస్తే, ప్రస్తుతం 125 రోజుల పాటు జాబ్ కార్డ్ హోల్డర్ కు పని కల్పించుటకు ప్రభుత్వాలు దిశా నిర్దేశించి చేశాయని ఆయన చెప్పారు.పనికి తగ్గట్టుగా వేతనం కూలీ ఖాతాలకు జమ అవుతుందని ఆయన వివరించారు.పనికి వెళ్లిన ప్రతి శ్రామికుడు ఫోటోను తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. చేసిన పనికి 15 రోజుల్లో వేతనం జమ చేస్తామని ఆయన అన్నారు.ఎక్కడైనా కూలికి అన్యాయం జరిగితే,తక్షణమే తన దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.ఈ పథకంలో పండ్లతోటల పెంపకం, చెక్ డ్యామ్ లు, జలధార, బౌండరీ ట్రెంచ్ ,పొలాలకు దారులు తదితర వంటి పనులు ఉంటాయని ఆయన తెలియజేశారు.

## బదినేహాల్ గ్రామంలో మినీ ట్యాంకులును ప్రారంభించిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి....




**కౌతాళం, జులై 01 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కౌతాళం మండలం బదినేహాల్ గ్రామంలో బుధువారం రోజున త్రాగు నీరు కొరకు మినీ ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవరు త్రాగు నీరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే మినీ ట్యాంకులు ద్వారా త్రాగునీరు అందించామని తెలిపారు.గ్రామంలో మినీ ట్యాంకులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మినీ ట్యాంకుల వల్ల నీరు వృధాగా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు సూచించారు. ముఖ్యంగా రానున్న రోజులలో వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని,ప్రజలు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకుని వెళ్తే కచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాదాచారి, గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బిఆర్ వీరభద్ర గౌడ, ప్రసన్న గౌడ, కుంటనహల్ మాజీ సర్పంచ్ శివరాం, తోవి మాజీ సర్పంచ్ నరసప్ప,రౌడూరు ఆర్ఎం సుధాకర్ రెడ్డి, ఎరిగేరి నీలకంఠ రెడ్డి, ఎమ్మెల్యే పి.ఏ.వెంకట్రామిరెడ్డి, అత్రితనయ గౌడ్ యూత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి... మండల తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి

**:-కౌతాళం నందు ప్రత్యేక సమగ్ర సవరణ ఓటు హక్కు కార్యక్రమంలో మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు మరియు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు**



**కౌతాళం జూలై 1 ప్రజా జ్యోతి** బుధువారం రోజున కౌతాళం మండల కేంద్రం నందు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో మండల అధికారులు,బి.ఎల్ ఓ మరియు కూటమి నాయకులతో కలిసి ఓటు హక్కు కల్పించే బాధ్యత, భద్రత కల్పిస్తూ,నకిలీ మరియు చనిపోయిన వారి ఓటు తొలగిస్తూ అర్హులైన వారి పేరు నమోదు ప్రక్రియ అవగాహన కార్యక్రమములో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమములో మా నాయకులు హల్వి సిద్ధప్ప, కురువ వీరేష్, రాజనందు, ముకన్న, సుభాన్, నభి, రేవన్న, ఈరన్న, మాధవరెడ్డి, మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## తూతూమంత్రంగాగుమ్మ పంచాయతీ గ్రామసభ..

**గుమ్మ తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవుడు ఆరోపణ..**






**అనంతగిరి మండలం. జూలై 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ పంచాయతీ కేంద్రంలో బుధవారం జరిగిన గ్రామసభ తూతు మంత్రంగా జరిపి మామా అనిపించారు, పంచాయతీ పరిధిలో 18. గ్రామాల్లో కలిగి ఉన్నప్పటికీ, గ్రామ సభలో మాత్రం అక్షరాల పదిమంది తో నిర్వహించడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో ఇలా అధికారులు నిర్వహించడం ఎంతవరకు సబబు అనీ గుమ్మా తెలుగుదేశం పార్టీ నాయకుడు శెట్టి దేవుడుఆరోపించారు. గ్రామ సభ అంటే గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవటమే సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకోవటమే గ్రామ సభ యొక్క ఉద్దేశమని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి గిరిజన సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించు కోవటమే గ్రామసభ యొక్క ఉద్దేశమని గిరిజనులు వాపోతున్నారు... ఇటువంటి తూతూ మంత్రం గ్రామసభలు నిర్వహించిన నిర్వహించకపోయినా ఒకటే అని. అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ప్రభుత్వ ఉన్నత అధికారులు గ్రామసభ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై వేటు వేయాలని దేవుడు డిమాండ్ చేశారు. గుమ్మ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వలన సభ నీరుగారిపోయిందని కనీస సమాచారం ప్రజలకు గాని. స్థానిక ప్రజా ప్రతినిధులకు గాని లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటివి పునరుత్వం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. సభ నిర్వహణపై ఆరోపిస్తున్న వ్యక్తి దేవుడు ఫోటోచూడవచ్చు.

# డోన్‌కు పచ్చని మహా కానుక రూ.2 కోట్లతో 115 ఎకరాల్లో రూపుదిద్దుకున్న ద్రోణాచార్య నగర వనం ప్రజలకు అంకితం




**డోన్ జూలై 1,(ప్రజా జ్యోతి)**డోన్ పట్టణంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సుమారు 115 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ద్రోణాచార్య నగర వనం ను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నగర వనాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.నగర వనంలో అత్యాధునిక వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్ మార్గాలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, విశ్రాంతి కోసం సీటింగ్ ఏర్పాట్లు, విస్తృతంగా మొక్కల పెంపకం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపేందుకు ఈ వనం ఉత్తమ ప్రదేశంగా మారుతుందని అన్నారు.ప్రజల సూచనలకు అనుగుణంగా నగర వనంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, త్వరలోనే మినీ డీర్ పార్క్ ,అదనపు వినోద, పర్యాటక ఆకర్షణలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి ప్రాంతానికి పచ్చదనం అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదిరులు పాల్గొని నగర వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## డోన్‌కు పచ్చని మహా కానుక రూ.2 కోట్లతో 115 ఎకరాల్లో రూపుదిద్దుకున్న ద్రోణాచార్య నగర వనం ప్రజలకు అంకితం



**డోన్ జూలై 1,(ప్రజా జ్యోతి)**డోన్ పట్టణంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సుమారు 115 ఎకరాల విస్తీర్ణంలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ద్రోణాచార్య నగర వనం ను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నగర వనాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. నగర వనంలో అత్యాధునిక వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్ మార్గాలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, విశ్రాంతి కోసం సీటింగ్ ఏర్పాట్లు, విస్తృతంగా మొక్కల పెంపకం వంటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడిపేందుకు ఈ వనం ఉత్తమ ప్రదేశంగా మారుతుందని అన్నారు.ప్రజల సూచనలకు అనుగుణంగా నగర వనంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, త్వరలోనే మినీ డీర్ పార్క్ ,అదనపు వినోద, పర్యాటక ఆకర్షణలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి ప్రాంతానికి పచ్చదనం అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదిరులు పాల్గొని నగర వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## సహకార వారోత్సవాల్లో పాల్గొన్న కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు,సొసైటీ డైరెక్టర్ కురువ వీరేష్



**కౌతాళం జూలై 1 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల్లో పాల్గొన్న కౌతాళం టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు సహకార వారోత్సవాల్లో పాల్గొనాలని సొసైటీ సిబ్బంది చెప్పే ముఖ్యమైన సలహాలను పాటించాలని మరియు పంటలపై రసాయన మందులు వాడకం తగ్గించాలని ప్రజలు ఆర్గానిక్ పద్ధతిలో పంటను పండించాలని మరియు పంటలపై యూరియా వాడకాన్ని తగ్గించాలని తెలిపారు.అప్పుడే భూమిలో పోషకాలు పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎలెనో ప్రభావంతో వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉందని కాబట్టి దానికి తగ్గట్టుగా పంటలను వేసుకోవాలని తెలిపారు.అలాగే రైతులు అనవసర ఖర్చులు,అధిక పెట్టుబడులు పెట్టొద్దని రైతులు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు గారు, యువ నాయకులు సుల్తాన్ సుభాన్, సీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శంకుపర్తి భూ అక్రమాల పై జనసేన మురళి ఫిర్యాదు

**-- 10. రోజుల్లో విచారణకు జాయింట్ కలెక్టర్ హామీ.**



అనంతగిరి మండలం గుమ్మకోటపంచాయతీ శంకుపర్తి గ్రామంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న భూ అక్రమాల అంశాన్ని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టంమురళి అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులతో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, భూముల రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు., శంకుపర్తి గ్రామంలో కొన్ని భూముల క్రయవిక్రయాల సందర్భంగా చనిపోయిన వ్యక్తిని సజీవంగా ఉన్నట్లు చూపిస్తూ నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు నిర్వహించారని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక వైసీపీ మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు అండదండలు, చంద్రమోహన్ మారుతి ఆధ్వర్యంలో పాపారావు అలియాస్ బుజ్జి ప్రమేయం ఉందని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ ఫిర్యాదును స్వీకరించిన జాయింట్ కలెక్టర్ కేసును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, 10. రోజుల్లో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ విషయంపై వెంటనే అనంతగిరి తహసీల్దార్ వీరభద్ర చారికి ఆదేశాలు జారీ చేసి నివేదిక సమర్పించాలని సూచించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, గిరిజనుల భూములను కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, భూ అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. నకిలీ పత్రాలతో గిరిజనుల భూములను కబ్జా చేసే ప్రయత్నాలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శంకుపర్తి గ్రామస్తులు సుర వెంకటేష్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, జనసేన మండల నాయకులు లక్ష్మణ్, బుజ్జిబాబు, చిన్న, మర్దగుడ పీసా కార్యదర్శి రవి, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు బిల్లే ప్రభాకర్..



**కంబదూరు జనవరి జులై 1:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల పరిధిలోని ఐపర్స్ పల్లి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు ఐపార్సపల్లి బిల్లే ప్రభాకర్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు ఐపర్స్ పల్లి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోయ నరేంద్ర, గోవింద నాయక్, బిల్లే గురుమూర్తి, నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి

**టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్**



**నందవరం,జూలై 01 (ప్రజాజ్యోతి ):**మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ముగతి భార్గవ్ యాదవ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కొత్తగా మంజూరైనా పింఛన్లు వితంతులకు,వృద్ధులు,వికలాంగులకు పింఛను పంపిణీ చేశారు.అలాగే కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ రవి,ఎంపిఈఓ ప్రశాంతి సచివాలయం సిబ్బంది దేవి ప్రియ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య



**డోన్, జూలై 1,(ప్రజా జ్యోతి)**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సూచనలతో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య పాల్గొని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న (సర్) కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని, రానున్న రోజుల్లో ప్రజలకు ఇంకా మంచి భవిష్యత్తు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగప్రసాద్ , జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లోడ్డ శేఖర్, టీడీపీ నాయకులు వారాల రాముడు, లోడ్డ రామ మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి: డోన్ డీఎస్పీ శ్రీనివాసులు



**డోన్ జూలై 1,(ప్రజా జ్యోతి)**డోన్ పట్టణంలోని మిర్చి డాబా వెనుక ఉన్న క్రికెట్ మైదానంలో దొరపల్లె గ్రామానికి చెందిన దివంగత రాచుట్టి నాగమ్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం స్వయంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు...ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ బేడ బుడగజంగాల నడిపి జమ్మన్న మరియు దొరపల్లె గ్రామ పెద్దమనుషులు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాచుట్టి ఎల్లప్ప, బుజ్జి, ఫోనపు బడి, ఎల్లయ్య, కదిరప్ప, నాగిశెట్టి, సుంకన్న తదితర క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పౌజ్ పెన్షన్లతో మహిళలకు ఆర్థిక భరోసా..!

**బొడ్డగండి సచివాలయంలో నూతన పెన్షన్లు అందజేసిన ఎంపీటీసీ కరకా వెంకటరమణ**



**మోతుగూడెం, జూలై 1 (ప్రజాజ్యోతి)**బొడ్డగండి సచివాలయంలో ఈ నెల మంజూరైన నూతన స్పౌజ్ పెన్షన్లను స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ లబ్ధిదారులకు అందజేశారు. బెంగాలీ క్యాంపుకు చెందిన మండల్ లలిత, మంగంపాడు గ్రామానికి చెందిన పలాసి లక్ష్మమ్మలకు నూతన స్పౌజ్ పెన్షన్ మంజూరు కావడంతో సచివాలయం వద్ద పెన్షన్ పత్రాలు, పెన్షన్ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ, భర్తను కోల్పోయిన మహిళలకు స్పౌజ్ పెన్షన్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా పంచాయతీ అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు, సంక్షేమ పథకాల అర్హతల విషయంలో ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, గ్రామస్థాయి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది జె. సునీత, సుబ్రహ్మణ్యం, శివప్రసాద్ రెడ్డి, ప్రవీణ్, రాజు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు., గోవింద నాయక్, బిల్లే గురుమూర్తి, నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

**- దయాలసిస్ రోగికి రూ. 10 వేలు ఫించన్ అందజేత**
**- టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు కందాపు శ్రీనివాసరావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**సంక్షేమం ,అభివృద్దే ద్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి పొందూరు మండలం రాపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో. భాగంగా డయాలసిస్ తో బాధపడుతున్న లబ్ధిదారునికి రూ. 10 వేలు స్వయంగా అతని స్వగృహం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న డయాలసిస్ రోజులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 10 వేలు రూపాయలు అందిస్తుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చింత మహేష్ జమాన అప్పలనాయుడు చింత శ్రీను పట్నాన రాము సచివాలయం సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇవ్వాలి

**డోన్( ప్రజా జ్యోతి) జూలై 1** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని జర్నలిస్టులు ఐక్యతతో కలిసి ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టల పిల్లలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఫీజులలో 50% రాయితీ ఇవ్వాలని, అలాగే పుస్తకాల్లో కూడా 50% ఇవ్వాలని కోరుతూ డోన్,జర్నలిస్ట్ యూనియన్ తరుపున నారాయణ, చైతన్య, శ్రీ సుధా విద్యా సంస్థలకు, శాంజో మరియు భాష్యం యాజమాన్యంకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు సహకరిస్తామని అన్ని ప్రవేట్ పాఠశాలల సంస్థలు తెలియజేశాయి.

# రైతుల సంక్షేమానికి కుటమీ ప్రభుత్వం టీడీపీ మండల అధ్యక్షులు కాసిం వలి





**నందవరం జూలై 01 (ప్రజాజ్యోతి ):** మండలం పరిధిలో ని మాచాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మరియు ఎరువుల పంపిణీ చేసిన మండల అధ్యక్షులు ఖాసిం వలి,బండి గురుస్వామి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలుచేపట్టిందన్నారు. గతంలో ఎరువుల కొరత, అధిక ధరల సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని ప్రస్తుతం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఎరువుల సరఫరాను పటిష్టంగా నిర్వహిస్తోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి మూలమని భావించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీటి సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు. రైతులు యూరియాను తగిన మోతాదులో వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు శంకరమ్మ లచ్చప్ప నాయుడు, జగ్గాపురం నరసింహులు, నగేష్ నాయుడు, బడిసావలి, వెంకట రాముడు తిమ్మయ్య కాలేవు దావీదు, రంజాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాకు గుడ్‌బై.. సైబర్ మోసాలకు చెక్.. రోడ్డు భద్రతే ప్రాణరక్ష!






**మంగంపాడు జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఎస్సై దొంకరై చరణ్ నాయక్ అవగాహన**

**మోతుగూడెం, జూలై 1 (ప్రజాజ్యోతి):**మంగంపాడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దొంకరై చరణ్ నాయక్ మాట్లాడుతూ, యువత గంజా వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజా అలవాటు వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. సైబర్ మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పవద్దని సూచించారు. అలాగే రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సమాజంలో అవగాహన పెంచడంలో భాగస్వాములు కావాలని ఎస్సై పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రశ్నిస్తే అక్రమకేసుల

**అక్రమ కేసులను ఎదుర్కొంటామే తప్ప వెనక్కి తగ్గం.**
**సామాజిక కార్యకర్త మేకల కృష్ణ**



**శంఖవరం,జూలై 1, (ప్రజాజ్యోతి న్యూస్),** అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసుల, అక్రమ కేసులను ఎదుర్కొంటామే కానీ వెనక్కి తగ్గమని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ అన్నారు, మేకల కృష్ణ స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శంఖవరం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అవినీతి వ్యవస్థీకృతమై పోయింది. ప్రజలు భరిస్తూన్నారే తప్ప నిలదీసి ఎవరూ ప్రశ్నించడం లేదు. ప్రజలు నిద్రావస్థలో ఉన్నారు. ప్రజల మేలు కోరి గ్రామంలోని అవినీతికి వ్యతిరేకంగా సమాచార హక్కుచట్టం ద్వారా పొందిన సమాచారంతో ప్రభుత్వాధి కారులకు పిర్యాదులు చేస్తూ ఉద్యమించాం. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాల్లో అవినీతిని వెలికి తీస్తున్నాం. ప్రభుత్వానికి, ప్రజలకూ మధ్య అడ్డంకిగా ఉన్న అవినీతిని మాత్రమే బట్టబయలు చేస్తున్నాం. తప్ప పౌరుల జోలికి పోవడం లేదు. ఏ విషయాన్నీ కూడా సంస్థాగతంగానే తప్ప వ్యక్తిగతంగా మేం తీసుకోడం లేదు. ఎవరి ప్రైవేటు ఆస్థులకూ, ప్రవేటు వ్యక్తులకు నష్టం కలిగించలేదు. అలాగే ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదు. కేవలం విధానపరంగా సిద్దాంతం రీత్యా కేవలం తాము అవినీతితోనే పోరాడు తున్నాం. ఐనా మాపై తప్పుడు, అక్రమ కేసులను బనాయింప చేయడానికి కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని శంఖవరం గ్రామ అభివృద్ధి కమిటీ వెల్లడించింది. ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడు మేకల కృష్ణ స్వగృహంలో బుధవారం ఉదయం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీలోని సభ్యులైన సామాజిక స్వయం సేవాకర్త,సమాచారహక్కు చట్టం ప్రచార కార్యకర్త మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసిరావు, మాజీ ఉప సర్పంచ్ గుద్దాటి నాగేశ్వర రావు,పర్వత రామకృష్ణ, రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు),బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు), పడాల కృష్ణమూర్తి అనే చంటి, గునపర్తి అపూరూప్,మోకిరెడ్డి పెదకాపు పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తాము గత కొంత కాలంగా గ్రామంలోని అవినీతితో పోరాడుతూంటే ఇంత కాలానికి తమపై తాజాగా రెండు అక్రమ ఫిర్యాదులు అన్నవరం పోలీసులకు అందాయి అన్నారు. శంఖవరంలోని సీతారామ స్వామి ఆలయ దేవస్థానపు వైష్ణవ మాన్యం (ఆర్థికంగా వెనుకబడిన తరగతుల - ఇబిసి) కాలనీలో సర్వే నెంబరు 8/2 లో 412 నెంబరు నివేశన స్థల పట్టా పొందిన బిసి (నాయి బ్రహ్మణ) సామాజిక వర్గానికి చెందిన అల్లూరి సత్తిబాబు భార్య సుబ్బ లక్ష్మి భూమిని నాటి వీఆర్వో తిరుమలనీడి సీతా రామ్ ఆక్రమించి తన తల్లి తల్లి ఆదిలక్ష్మి పేరున 2 అంతస్తుల ఆర్.సి.సి. స్లాబ్ ఇంటిని అక్రమం గా నిర్మించారు. దీనిని తమ ఉద్యమంలో భాగంగా వెలుగులోకి తెచ్చాం. బాధితురాలు అల్లూరి సుబ్బలక్ష్మికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆమె తరఫున ఇప్పటికీ ఉద్యమిస్తున్నాం. దీనికి ప్రతిగా,ఎప్పటి నుంచో మంచం పట్టిన సుమారు 85 ఏళ్ల తన తల్లిని మేం వారింటికి వెళ్లి దాడి చేసినట్టు తన తల్లితో వీఆర్వో సీతారామ్ జూన్ 22 న తప్పుడు పోలీసు కేసును పెట్టించారని వివరించారు. ఇదిలా ఉంటే... శంఖవరం శ్రీ వాణీ నవ దుర్గమ్మ ఆలయానికి ఎదురుగా ఉన్న సాయిబాబా మందిరాన్ని ఆనుకున్న సర్వే నెంబర్ 12/1 లోని 32 సెంట్ల ప్రభుత్వ నిషేధిత వ్యవసాయ సాగు భూమినిలోని నాలుగు సెంట్లలో ఇండ్ల నిర్మాణానికి పునాదిని నిర్మించి, దానిలో మట్టిని నింపుతుండగా, అది ఎవరిదో తెలుసు కునేందుకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల్లో ఇద్దరం అక్కడికి వెళ్ళి మొబైల్ ఫోన్లో గూగుల్ మేప్ ను పరిశీలించామనీ, ఆ అక్రమ నిర్మాణాన్ని పంచాయతీ, రెవిన్యూ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లామనీ, ఆ మాత్రం దానికే జూన్ 22న మాపై అన్నవరం పోలీసు స్టేషన్లో శంఖవరం అంగన్వాడీ కార్యకర్త గెడ్డం బుల్లమ్మ ఎస్సీ, ఎస్టీ చట్టాల ప్రకారం అక్రమంగా ఫిర్యాదు చేశారని వారు వెల్లడించారు.

## లబ్ధిదారులకు ఎల్.ఓ.సీలు అందజేసిన ఎమ్మెల్యే వసంత...!



**జి.కొండూరు :( జూన్ 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ బుధవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇద్దరు లబ్ధిదారులకు వైద్య చికిత్స కోసం మంజూరైన ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్.ఓ.సీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అలాగే కొరం పృథ్వీరాజ్ (గుంటుపల్లి)కు రూ. 3,83,339 విలువైన ఎల్.ఓ.సీని, పామర్తి వీరబాబు (కొత్తూరు తాడేపల్లి)కు రూ. 1,15,776 విలువైన ఎల్.ఓ.సీలను స్వయంగా అందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎల్.ఓ.సీలు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించిన సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లలో డెంగ్యూ వ్యతిరేక అవగాహన మహోత్సవం



**బేతంచెర్ల : జూలై 1(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డెంగ్యూ వ్యతిరేక అవగాహన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణకు అవసరమైన జాగ్రత్తలు పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు డెంగ్యూ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమోహన్ రెడ్డి , బిజెపి నాయకులు మోహన్ రావు , రమేష్ రాయల్ , తదితరులు పాల్గొన్నారు.

## సర్ పై నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు జూలై 1 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబ్జర్వర్ హరిబాబు తో కలిసి గుంతకల్లు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, వార్డు బూత్ ఇన్‌చార్జులతో సర్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ సర్ కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, వారికి అవసరమైన సహకారం అందిస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయావకా శాలు మరింత మెరుగుపడ తాయని తెలిపారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, నిష్పక్షపాతంగా ప్రతి అర్హుడికి సర్ ఫారమ్ నింపడంలో సహాయం చేయాలని నాయకులు, బీఎల్‌ఏలు, బూత్ ఇన్‌చార్జు లకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో మన నియోజకవర్గం నాలుగో స్థానంలో ఉందని, మిగిలిన 13 రోజుల్లో మరింత వేగంగా పనిచేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించి జిల్లాలో మొదటి స్థానానికి చేరుకు నేలా ప్రతి ఒక్కరూ సమన్వ యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నాయకులు, బీఎల్‌ఏలు ప్రజల్లోకి వెళ్లి సర్ పై ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి ఓటరికి అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మొక్కన్న గారి గుణశేఖర్, డాక్టర్ పత్తి హిమబిందు, కేసి హరి, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కయ్య గారి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ.



**ముత్తుకూరు, జూలై 1( ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు అక్కయ్య గారి ఏడుకొండలు తన చేతుల మీదుగా బుధవారం సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంను అధికారులు సమక్షంలో నిర్వహించారు. అధికారులను వెంటబెట్టుకుని పింఛన్ సొమ్ములను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. నిర్వాసిత కాలనీలో పింఛను సొమ్ములను ఇవ్వడం జరిగింది. అనంతరం అక్కయ్య గారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనలో సామాజిక పింఛను సొమ్ములు క్రమం తప్పకుండా ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ,..



**కంబదూరు జూలై 1(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఆదేశాల మేరకు చెక్ పోస్ట్ సమీప కాలనీ లో బుధవారం స్థానిక టిడిపి నాయకులు చెక్ పోస్ట్ రవి, డీలర్ శీన, డీలర్ మలీ,లతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలతో వారు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం ఆహార భద్రత కీలకం

:- విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

:- కౌతాళం కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన...రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి





**కౌతాళం జూలై 01 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించి వంటశాలలు,స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా రుచి చూసి, నిబంధనల ప్రకారం మెనూ ఉందా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటేనే ఇష్టపడు చదువుకుంటారని, వారు శారీరిక మానసిక అభివృద్ధికి అవసరమైన సమతుల్య ఆహారం, ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి అన్నారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిల్వ ఉన్న కూరగాయలు, పాడైపోయిన వస్తువులు లేదా నాణ్యత లేని నిత్యావసర సరుకులను గుర్తిస్తే నిర్వాహకులపై కఠిన చర్య తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ్ ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం.రాజ రఘువీర్, సివిల్ సప్లై వెంకట్ రాముడు, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్, మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ మరియు ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత, మండల విద్యాధికారి శోభారాణి, రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి, తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# చింతూరు లో 4వ తారీఖున జనసేన ఎం ఎల్ సి నాగబాబు ఆధ్వర్యంలో జరిగే జనసేన నిర్మాణ సారదుల కమిటీ ని జయప్రదం చేయండి

**మెంబర్షిప్ నుండి నాయకులుగా ఎదిగే అవకాశం జనసేన పార్టీ లోనే సాధ్యం**

**కూనవరం జనసేన మండల నాయకులు బద్రి**

**కూనవరం ప్రజా ప్రతిభ జూలై 1: ప్రజా జ్యోతి** ఈ నెల నాలుగవ తారీఖు అనగా శనివారం చింతూరు డివిజన్లో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు జనసేన పార్టీ నిర్మాణ సారధుల కమిటీ కొరకు విచ్చేయుచున్న సందర్భంగా కూనవరం మండల జనసైనికులు, వీరమహిళలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాను. చింతూరు మండల కేంద్రంలో జరిగే జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ భారీ జనసేన సమావేశం చింతూరు మండల కేంద్రం లో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఎల్ సి కొణిదెల నాగబాబు హాజరుకానున్నారు. జనసేన పార్టీలో గెలుపు ఓటములకు లొంగకుండా పార్టీ స్థాపించిన దగ్గర నుండి పార్టీ భావజాలాన్ని అంటిపెట్టుకొని సిద్ధాంతాలకు లోబడి కష్టపడ్డ పార్టీ నిర్మాణ సారధులను గుర్తించే కార్యక్రమం లో భాగంగా మన జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 25 నిర్మాణ సారధుల సమాచార కమిటీలను వేయడం జరిగింది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నఎందరో జన సైనికులు, వీర మహిళలు గుర్తింపబడటానికి ఇదో మహాదవకాశం వారి నాయకత్వం పెంచుకోవడానికి,పార్టీ అధిష్టానికి తెలియజేయడానికి ఇది ఒక మైలు రాయి. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చరిత్రలో ఎన్నడు కని విని ఎరుగని విధంగా సామాన్య జనసైనికులు, వారికి డబ్బు ఉన్న లేకపోయినా పని చేసే సత్తా ఉంటే చాలు జనసేన పార్టీలో చిన్న క్యాడర్ నుంచి పెద్ద లీడర్ గా ఎదిగే అవకాశం కల్పిస్తున్నారు. ఎవరైతే జన సైనికులు జనసేన పార్టీలో పనిచేయుటకు సంసిద్ధంగా ఉండి తగిన గుర్తింపు పొందలేదో, వారిని రాష్ట్ర నాయకత్వం గుర్తించే అవకాశం. కావున ఈ అవకాశాన్ని జనసైనికులు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ సభ్యత్వం పొందిన పొందుతున్న నాయకులు వీర మహిళలు, జన సైనికులు అందరూ హాజరై ప్రతి ఒక్కరు కూడా ఆధార్ జీరాక్స్,పాస్ ఫోటో, సభ్యత్వం ఐడి జీరాక్స్ తీసుకొని రావాలని తెలియజేశారు. మండలంలో ఉన్న జనసైనికులు,వీర మహిళలు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు




# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వసంత....!!







**జి.కొండూరు :( జూన్ 26,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మైలవరం మండలం పొందుగుల గ్రామపంచాయతీ పరిధిలోని అనంతవరం గ్రామంలో స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యధిక మొత్తంలో సామాజిక భద్రతా పింఛన్లను అందిస్తోందని తెలిపారు. అర్హత కలిగిన వారికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు వివిధ కేటగిరీలలో పింఛన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మైలవరం నియోజకవర్గంలోని 5 మండలాలలో మొత్తం 42,142 మంది లబ్ధిదారులకు రూ.18.31 కోట్ల పింఛన్లు ఈ నెల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

మండలాల వారీగా లబ్ధిదారులు -- పంపిణీ మొత్తం

జి.కొండూరు: 8,362 మంది -- రూ.3,61,54,000

ఇబ్రహీంపట్నం: 4,658 మంది -- రూ.2,01,98,000

కొండపల్లి: 5,153 మంది -- రూ.2,28,73,000

మైలవరం: 9,349 మంది -- రూ.4,05,71,000

రెడ్డిగూడెం: 7,026 మంది -- రూ.3,01,76,500

విజయవాడ రూరల్: 7,594 మంది -- రూ.3,31,46,500

మొత్తంగా 42,142 మంది లబ్ధిదారులకు రూ.18,31,19, 000లు పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సమన్వయంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పెంపు, దీపం--2.0, శ్రీ శక్తి, అన్నదాత సుఖీ భవ, తల్లికి వందనం, అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లు పునఃప్రారంభంతో పేదల కడుపు నిండుతోంద న్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), అధికారులు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత... మంత్రి తుమ్మల నాగేశ్వరావు....!!!

**జి.కొండూరు :( జులై 01,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం ఎమ్మెల్యే వసంత బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఎర్రుపాలెం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కి ఆలయ ఈవో, అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు యాగశాలలో నిర్వహిస్తున్న వైదిక క్రతువులను తిలకించి, ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉమ్మడి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,



ఐశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని, రైతాంగం సమృద్ధిగా పంటలు పండించి ఆనందంగా ఉండాలని, తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి, వేదాశీర్వచనం ఇచ్చారు.

# కొటేకల్ నగరవనాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్

**-- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి**





**ఎమ్మిగనూరు జూలై 01(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలో ని కొటేకల్ గ్రామంలో సమీపంలో నిర్మించిన నగరవనంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.వర్చువల్ ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నగరవనాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన పచ్చదనం, నడక మార్గాలు, విశ్రాంతి ప్రదేశాలు మరియు చిన్నారుల ఆట వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, నగరవనాలు ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఉదయం, సాయంత్రం నడక, యోగా, వ్యాయామం చేసేందుకు, కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన సమయం గడపడానికి మరియు చిన్నారులు సురక్షితంగా ఆడుకునేందుకు ఇటువంటి నగరవనాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం వారానికి కనీసం ఒకసారి అయినా నగరవనాన్ని సందర్శించి ప్రకృతితో మమేకమవుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే గారు ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచేందుకు కూటమి ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి, ఆదోని డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు మరియు సిబ్బంది, వన సంరక్షణ సమితి చైర్మన్, వైస్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య, మండల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, జలధార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి





**గోనెగండ్ల జూలై 0 (ప్రజాజ్యోతి ):** గంజహళ్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మరియు "నీటి భద్రత -- సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ముందుగా గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బీవీ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాత్మా గంజహళ్లి బడే సాహెబ్ స్వామి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.తరువాత ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ఫలాలు పారదర్శకంగా అందేలా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.అనంతరం గంజహళ్లి గ్రామ చెరువును సందర్శించి "నీటి భద్రత -- సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు మరియు సాగునీటి వనరుల అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి అభివృద్ధి మరియు ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. అనంతరం గ్రామంలోని టీడీపీ నాయకులు, బూత్ కన్వీనర్ల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మీయంగా మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే బీవీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టీబీపీ వైస్-చైర్మన్, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది, నీటి సంఘాల నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగానికి అవసరమైన పరిశ్రమల ఏర్పాటు చేయాలి

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు**




**రాయచోటి జూలై 01 ప్రజా జ్యోతి** రైతాంగానికి ఉపయోగపడే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెం నుండి మదనపల్లె వరకు అధిక సంఖ్యలో రైతులు టమోటా పంటను సాగు చేస్తున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం రైతులు భారీగా టమోటా పండిస్తున్నప్పటికీ సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం, నిల్వ సదుపాయాలు లేకపోవడం వల్ల తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టమోటా ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి టమోటా సాస్, ప్యూరీ, కెచప్ వంటి ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా సంబేపల్లి నుండి పీలేరు వరకు మామిడి సాగు విస్తృతంగా జరుగుతోందని, మామిడి రైతులకు కూడా సరైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు మామిడి జ్యూస్ మరియు పల్ప్ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలాంటి పరిశ్రమల ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు.రాయచోటి ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులకు అనుగుణంగా కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, పి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# దాత వెంకట్రావు ఔదార్యం.. ఎంతో గొప్పది : ఎమ్మెల్యే పితాని

**పుట్టిన గ్రామం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికై తపన**

**ఆచంట, కొడమంచిలి, పోడూరులలో అభివృద్ధి పనులు**

**దాత వెంకట్రావు సతీమణి సీతాదేవి దంపతులకు గన సత్కారం**





**పోడూరు, (ప్రజాజ్యోతి)- జులై -01 :** దాత ముప్పన వెంకట్రావు ఔదార్యం ఎంతో గొప్పదని ఆయన సేవలో కొనియాడదగినవని మాజీ మంత్రి, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పోడూరులో బుధవారం ముప్పన రాఘవులు కమ్మ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ దాత ముప్పన వెంకట్రావు రహదారులు భవనాలు ప్రముఖ కాంట్రాక్టర్ పనిచేస్తున్నారన్నారు. ఆయన సేవలు కొనియాడదగినవని పేర్కొన్నారు. గతంలో ఆచంటలో తండ్రి రాఘవుల పేరున కమ్మ కళ్యాణ మండపం, పంచాయతీ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్, కొడమంచిలిలో కమ్మ కళ్యాణ మండపం, విశాఖపట్నంలో జూనియర్ కళాశాల, పలు పాఠశాలలను తమ స్వంత ఖర్చులతో నిర్మించి ప్రజా సేవకు కృషి చేస్తున్నారన్నారు. తన అభివృద్ధిలో కొంత పుట్టిన గ్రామానికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, అభివృద్ధి చేయాలనే తపన గొప్పదని, ఆ దిశగా పనిచేసినప్పుడే దాతల సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని స్పష్టం చేశారు. మంచి చేసే ఆయనకు ఆయన కుటుంబానికి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దాత ముప్పన వెంకట్రావు, సతీమణి సీతాదేవి దంపతులను, కుమార్తెలు కుమారుడు కోడలు అల్లుళ్లను కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఆయన అల్లుడు గుడివాడ మాజీ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు రుద్రరాజు రమేష్, జడ్పిటిసి మాజీ సభ్యుడు బొక్క నాగేశ్వరరావు, పోడూరు గ్రామ ఉపసర్పంచ్ జయ రామకృష్ణ, ముప్పన అబ్బులు, నెక్కంటి త్రిమూర్తులు, చిలుకూరి ప్రసాద్, ముప్పన నాగేశ్వరరావు, తమ్మినీడి సూర్యనారాయణ, సజ్జ వెంకట్రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎల్. వో ల పని భారం తగ్గించాలి ఉన్నత అధికారులకు మండల బి.ఎల్.ఓలు విజ్ఞప్తి.

**అనంతగిరి మండలం. జూలై1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి** సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలంలో బి.ఎల్.ఓ లు గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగుల కు ఓట్లునమోదు.పరిశీలనకార్యక్రమం బాధ్యత ప్రభుత్వం అప్పగించగా అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ అధిక సమయం కేటాయించి పనులు చేయవలసి వస్తుందని దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించి తగిన సమయం కేటాయించి ఆదుకోవాలని బి.ఎల్.ఓ లు అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున పనులు కూడా చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని కనీసం సొంత అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## జనసేన ఉపాధ్యక్షుడని సత్కరించిన ఎమ్మెల్యే బల రామ కృష్ణ



**వేలేరుపాడు : 01 జులై వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** రాజానగరం ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్ బత్తుల బలరామ కృష్ణ పోలవరం నియోజకవర్గ సమావేశం లో పాల్గొనేందుకు జంగారెడ్డిగూడెం బుధవారం రోజున రావడం జరిగింది, ఈ కార్యక్రమం లో వేలేరుపాడు మండల జనసేన ఉపాధ్యాక్షులైన పట్టాల సత్యనారాయణ (సత్తి బాబు ) ని దుస్సాలువాతో సత్కరించి, సత్తిబాబు కీ పార్టీ మీద ఉన్న మక్కువ, పవన్కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో పార్టీ కోసం పార్టీ నిర్మాణం దగ్గర నుండి పార్టీ కీ సత్తి బాబు పార్టీ కోసం చేస్తున్న సేవను కొనియాడారు, భవిష్యత్ లో కూడా మరెన్నో పదవులు అందుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమం లో వేలేరుపాడు జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, జనసేన నాయకులు శివరామ్, చంటి, భాను, వంశీ, కిరణ్, వెంకట్, శంకర్, గణేష్, పవన్, ప్రవీణ్ వీరమహిళలు రాజేశ్వరి, కళావతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లె సెంటర్‌లో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

**సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్**



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జులై 1** మండల కేంద్రంలోని నందిపల్లె గ్రామ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పెద్దపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.నందిపల్లె గ్రామంలోని సర్వే నంబర్ 133లో ఉన్న నాలుగు సెంట్ల సత్రం స్థలాన్ని బస్సు షెల్టర్ నిర్మాణానికి కేటాయించాలని ఆయన కోరారు. బద్వేల్ నుండి మైదుకూరు ప్రొద్దుటూరు జమ్మలమడుగు హైదరాబాదు బెంగళూరు లాంటి ప్రాంతాలకు బస్సులు వెళ్లే ఎన్హెచ్ 67 లో బద్వేల్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి నందిపల్లె ప్రధాన కూడలి అవుతున్న నేపథ్యంలో అక్కడ బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని, నందిపల్లె సెంటర్‌లో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఎండ, వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు రోజూ తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సత్రం స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తూ అక్కడ శాశ్వత బస్సు షెల్టర్ నిర్మించాలని ఆయన సూచించారు. ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, నందిపల్లె సెంటర్‌లో బస్సు షెల్టర్ నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఎన్సీసీ ఎంపికలు 50 మంది విద్యార్థులు ఎంపిక



**కడప జూలై 01 ప్రజా జ్యోతి** బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 8వ తరగతి విద్యార్థుల కోసం ఈరోజు (జూలై 1, 2026) ఎన్సీసీ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపికలను 30వ బెటాలియన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 50 మంది విద్యార్థులు ఎన్సీసీకి ఎంపిక కావడం విశేషం.ఈ ఎంపికల కార్యక్రమంలో 30వ బెటాలియన్, కడపకు చెందిన బి లలిత్ బాబు. రాజగోపాల్ రెడ్డి. సుబేదార్ ఏబి అనిల్ కుమార్ బిహెచ్ఎంఆర్ బాలకృష్ణ. శశి కుమార్. సిద్ధార్థ. కే అంకయ్య పాల్గొని విద్యార్థుల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పరిశీలించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప వేదిక అని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ ప్రిన్సిపల్ శ్వేత ఎంపికైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఎన్సీసీ సీటీఓ శ్రీనివాసులు రెడ్డి, మాధురి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు న్యాయం చేయాలి

**పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి**

**జూలై 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన విజయవంతం చేద్దాం**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**




**మదనపల్లి జూలై 01 ప్రజా జ్యోతి** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.జూలై మూడవ తేదీన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసనలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటియుసి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఈ ప్రమాదంపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా రిటైర్డ్ న్యాయమూర్తి తో స్వతంత్ర న్యాయ విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులు, యాజమాన్య ప్రతినిధులు, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పరిశ్రమల్లో లిస్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ లిను కచ్చితంగా అమలు చేయకపోవడం, నాణ్యత లేని ముడి పదార్థాలు వినియోగించడం, భద్రతా పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం, లాభాల కోసం కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టే యాజమాన్యాల వైఖరే ఇటువంటి ప్రమాదాలకు ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. నాసిరకం మెటీరియల్ కొనుగోలు చేసిన వారిని గుర్తించి చట్టపరంగా శిక్షించాలని, భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించిన సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను అమలు చేయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వకుండా యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించే ప్రభుత్వ వైఖరి వెంటనే మారాలని హెచ్చరించారు.కార్మికుల ప్రాణాలను కాపాడేలా ప్రతి పరిశ్రమలో భద్రతా ఆడిట్‌లు నిర్వహించి, కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని, భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు సంఘీభావంగా, ప్రమాద బాధితులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో జూలై 3న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కార్మికుల ప్రాణాలు లాభాల కంటే విలువైనవి. భద్రతే మొదటి ప్రాధాన్యం కావాలి. కార్మికులకు న్యాయం జరిగే వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా తదితరులు పాల్గొన్నారు

# పండుటాకులకు భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు





**రాయచోటి నియోజకవర్గం ప్రజల కష్టాలు తన కష్టమని భావించి పనిచేస్తున్న ఏకైక మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజులు ఖాదర్ భాష**

**రాయచోటి జూలై 01 ప్రజా జ్యోతి** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పండుటాకులకు, వితంతువులకు,వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు.మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశాలతో బుధవారం నాడు అయన రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధి వీరభద్ర స్వామి దేవాలయం వీధి నాదన వీధి లలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని చెప్పారు.అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు రాయచోటి నియోజకవర్గం లో గత 20 సంవత్సరాలు నోచుకోని రోడ్లు నీటి వసతి కల్పించిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు .అలాగే పేదలకు .అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించడమే కాకుండా రాజధాని అమరావతిని అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు.దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా పలు రంగాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తోందన్నారు.అలాగే మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తూ మసీదుల్లో పనిచేసే ఇమామ్ లు,మౌజన్ లకు జీతాలు ఇవ్వడమే కాకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కుటుంబం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తుంటే అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయడం, రాజధాని అమరావతిని నిర్మించడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 2029 లో తిరిగి అధికారంలోకి రావడం తధ్యమన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం





**రాయచోటి జూలై 01 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు వైద్యులకు హెచ్ఎం లయన్ కె నాగ ముని రెడ్డి మరియు లయన్ ఎస్ రామాంజనేయరెడ్డి అధ్యక్షతన ఘన సన్మాన కార్యక్రమం జరిగినది.అనంతరం డాక్టర్ భయ్యా రెడ్డి మరియు డాక్టర్ లయన్ ఎం మహేశ్వర్ రాజు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్లు అవసరం చాలా ఎక్కువగా ఉన్నదని ఇలాంటి సమయంలో డాక్టర్లు చాలా ఓపికగా వైద్య సేవలు అందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలియజేశారు. ప్రజలు కూడా ఓపిగ్గా వైద్య సేవలు చేసే విధంగా సహకరించాలని అన్నారు అనంతరం లయన్ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా గత ఆరు సంవత్సరాలుగా స్కూల్ పిల్లలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే రాబోయే రోజుల్లో కూడా మా వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకి ఇబ్బందులు లేకుండా చూడగలమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లయన్ పి నారాయణ రెడ్డి డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ భార్గవి డాక్టర్ భరత్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి మాజీ అధ్యక్షులు లయన్ మెగా శ్యామ్ కార్యదర్శి లయన్ కే శ్రీనివాసులు లయన్ వి నారాయణరెడ్డి లయన్ బి ప్రకాష్ రెడ్డి లయన్ కె సుందరాజనాయుడు లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు స్కూలు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గంగమ్మ దేవత ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం జూలై 01 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, చిట్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పాలన్నగారిపల్లిలో వెలసిన శ్రీ గంగమ్మ దేవత ఆలయం పునఃనిర్మాణానికి రూ.32 లక్షల సీఎజీఎఫ్ నిధులతో చేపట్టనున్న ఆలయ నిర్మాణ పనులకు లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఽ క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి ఘన సన్మానం

**పార్టీ ఉన్నతకు కష్టపడే ప్రతి కార్యకర్తకి సముచితస్థానం**



**రాయచోటి జూలై 01 ప్రజా జ్యోతి** వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ సిబ్యాల విజయ భాస్కర్ ఆధ్వర్యంలో సన్మానం, శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ అభ్యున్నత కోసం కష్టపడే పని చేసే ప్రతి కార్యకర్తకి సమచిత స్థానం ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ సుఖవాశి శ్యాం కుమార్. జిల్లా టూరిజం డైరెక్టర్ కొత్తిమీర ప్రసాద్. సంబేపల్లి మండలం బూత్ కన్వీనర్ వడ్డే వెంకటరమణారెడ్డి. రాయచోటి పట్టణ అధ్యక్షులు నవాజ్ భాష., రాయచోటి బూత్ కన్వీనర్ ఖలీల్ బేక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి, వెంకట్రాంరెడ్డి, జిల్లా శాలివాహన అధ్యక్షులు నాగేంద్ర, మహేష్, పలువురు పాల్గొన్నారు

## రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి**



**కలకడ జూలై 01 ప్రజా జ్యోతి** రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి కోరారు. కలకడ సప్తగిరి గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్‌ను కలిసి రైతు సంఘం నాయకులు చర్చించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం పెట్టుబడి అవసరం ఉందన్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వడంలో జాప్యం చేయకుండా, సకాలంలో మంజూరు చేయాలని కోరారు.

**బ్యాంకు మేనేజర్‌తో చర్చించిన ముఖ్య అంశాలు:**

1. కొత్త పంట రుణాలు: రైతులకు కొత్తగా రుణాలు ఏ విధంగా మంజూరు చేస్తున్నారు?
2. వడ్డీ రేటు: ప్రస్తుతం కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలపై వడ్డీ రేటు ఎంత ఉంది? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వడ్డీ రాయితీ అందుతుందా?
3. పాత బకాయిలు: పాత రుణాలు రెన్యువల్ చేసే విధానం, రీషెడ్యూల్ అవకాశాలు ఏమిటి?
4. కౌలు రైతులు: కౌలు రైతులకు, భూమి లేని నిరుపేద రైతులకు రుణ సదుపాయం కల్పిస్తున్నారా?
5. టెక్నికల్ సమస్యలు: సర్వర్ సమస్యలు, ఆధార్-పట్టాదారు పాస్‌బుక్ లింక్ సమస్యలతో రుణాలు ఆలస్యం కాకుండా చూడాలి.బ్యాంకు మేనేజర్ సానుకూలంగా స్పందించి, అర్హులైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ వడ్డీ రాయితీ పథకాలను పూర్తిగా రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా బ్యాంకుకు వచ్చి కలవాలని, రైతు సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని రంగారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## హరినాథ్ రెడ్డి విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం జూలై 01 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, హసనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో ఇరుగులమ్మ జాతర సందర్భంగా హరినాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఽ క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులను ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను మరింత బలోపేతం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన పిపిఎన్ ప్రసాద్

**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి జూలై 1** మండల కేంద్రంలోని బ్రహ్మంగారిమఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి ఉత్తర్వుల మేరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నూతన మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన పిపిఎన్ ప్రసాద్. నొస్సం దత్తాత్రేయ, ప్రధాన అర్చకుల సమక్షంలో ఉదయం బాధ్యతలు స్వీకరించి ఇపుడు సిబ్బంది సమక్షంలో ఆలయ అర్చకుల వేదమంత్రాల ఆశీర్వచనంతో మేనేజర్‌గా విధులకు హాజరు అయ్యారు.



